## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:272 | మంగళవారం మే 05, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

# ఈ ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి: ప్రధాని మోదీ

పశ్చిమ బెంగాల్‌లో కమలం వికసించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా విజయంపై ఆయన ఈమేరకు స్పందించారు. 2026 ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. మరోవైపు.. అస్సాం ప్రజలు మరోసారి ఎన్డీయేను ఆశీర్వదించారని పేర్కొన్నారు. తమిళనాడులో టీవీకే అద్భుతమైన ఫలితాలు సాధించిందన్నారు. తమిళనాడు పురోగతికి, అక్కడి ప్రజల సంక్షేమానికి కేంద్రం పాటుపడుతూనే ఉంటుందని చెప్పారు."బెంగాల్ ఎన్నికల్లో ప్రజాశక్తిదే పైచేయి అయ్యింది. భాజపా సుపరిపాలన రాజకీయాలు ఘన విజయం సాధించాయి. ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు.



2లో..

- 2026 ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని ప్రధాని మోదీ వ్యాఖ్య
- పశ్చిమ బెంగాల్‌లో భాజపా విజయం పై హర్షం వ్యక్తం
- అస్సాంలో ఎన్డీయేకు ప్రజల మళ్లీ ఆశీర్వాదం
- తమిళనాడులో టీవీకే అద్భుత ఫలితాలపై ప్రశంస
- ప్రజాశక్తిదే విజయం, సుపరిపాలనకు మద్దతు లభించిందని వ్యాఖ్య
- అన్ని వర్గాలకు అవకాశాలు కల్పించే ప్రభుత్వం లక్ష్యం
- కార్యకర్తల కృషి వల్లే బెంగాల్‌లో చారిత్రాత్మక విజయం
- కేరళలో యూడీఎఫ్‌కు అభినందనలు, కేంద్రం సహకారం హామీ
- పుదుచ్చేరిలో ఎన్డీయేకు మరోసారి అధికార మద్దతు

# కింగ్ మేకర్ కాదు 'కింగే'..

## పోటీ చేసిన రెండు చోట్లా 'విజయ్'మే!



2లో..

# దేశమంతా డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం

స్థానిక వ్యతిరేకతతోనే కేరళలో కాంగ్రెస్ విజయం

కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్య



2లో..

## ఈ ఫలితాలను చూస్తే..

## తెలంగాణలోనూ భాజపాదే అధికారం:



2లో..

## ముస్లింలకు రేవంత్ శుభవార్త

# హజ్ ఖర్చులను ప్రభుత్వం భరించేలా భరోసా

సుమారు 7,000 మంది హజ్ యాత్రికులకు ప్రయోజనం



- పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, ఇంధన ధరల పెరుగుదలతో హజ్ యాత్ర ఖర్చులు భారీగా పెరిగాయి.
- ఈ అదనపు భారం పేద ముస్లిం సోదరులపై పడకుండా ప్రభుత్వం కీలక నిర్ణయం.
- హజ్ యాత్రికులకు అదనంగా అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుంది.
- ఈ నిర్ణయం వల్ల సుమారు 7 వేల మంది హజ్ యాత్రికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం.
- ప్రభుత్వం అండగా ఉంటుంది: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



"హజ్ యాత్రికులకు అదనంగా అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుంది. ఈ నిర్ణయం వల్ల సుమారు 7 వేల మంది హజ్ యాత్రికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ముస్లిం యాత్రికులకు ఈ నిర్ణయం ఎంతో ఉపశమనాన్ని ఇస్తుంది. ముస్లిం సోదరులకు ప్రభుత్వం అండగా ఉంటుంది.

– సీఎం రేవంత్ రెడ్డి

### ఈ నిర్ణయంతో ప్రయోజనాలు

- హజ్ యాత్రికులపై అదనపు ఆర్థిక భారం పడదు
- పేద ముస్లిం యాత్రికులకు ఆర్థికంగా పెద్ద ఉపశమనం
- ముస్లిం సోదరులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రాష్ట్రంలోని హజ్ యాత్రికులు, మైనారిటీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మానవత్వం, సంక్షేమం మా ప్రభుత్వం లక్ష్యం – ప్రతి ఒక్కరికీ అండగా తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణ ప్రభుత్వం హజ్ యాత్రికులకు గుడ్ న్యూస్ తెలిపింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, ఇంధన ధరల పెరుగుదల నేపథ్యంలో హజ్ యాత్ర ఖర్చులు భారీగా పెరిగాయి. ఈ అదనపు భారాన్ని పేద ముస్లిం సోదరులపై పడకుండా, ఆ ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'హజ్ యాత్రికులకు అదనంగా అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుంది. ఈ నిర్ణయం వల్ల సుమారు 7 వేల మంది హజ్ యాత్రికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరనుంది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ముస్లిం యాత్రికులకు ఈ నిర్ణయం ఎంతో ఉపశమనాన్ని ఇస్తుంది. ముస్లిం సోదరులకు ప్రభుత్వం అండగా ఉంటుంది' అని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై రాష్ట్రంలోని హజ్ యాత్రికులు, మైనారిటీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే గొప్ప విజయం..

## విజయ్‌పై పవన్ కల్యాణ్

అమరావతి: నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతం ఎన్నికల ఫలితాల్లో మరోసారి ఓటర్ల చైతన్యం స్పష్టంగా కనిపించిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. పాలన నచ్చితే మళ్లీ మళ్లీ గెలిపిస్తారని.. నచ్చకపోతే నిర్దాక్షిణ్యంగా ఓడిస్తారనడానికి ఈ ఫలితాలే చక్కటి ఉదాహరణ అని పేర్కొన్నారు. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ ప్రజలు ఈసారి మార్పును బలంగా కోరుకున్నారన్నారు. అస్సాం, పుదుచ్చేరిలో తమ ప్రాభవాన్ని నిలబెట్టుకుని.. పశ్చిమ బెంగాల్ ప్రజల మనసును గెలుచుకున్న భాజపా విజయం వెనక ఆ పార్టీ అగ్రనాయకత్వం అకుంఠిత దీక్ష ఉందని కొనియాడారు.



2లో..



## రాష్ట్రంలో మరో మూడ్రోజులు భిన్న వాతావరణ పరిస్థితులు

అమరావతి: ఏపీలో మరో మూడు రోజులు భిన్న వాతావరణ పరిస్థితులు కొనసాగనున్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో ఎండల తీవ్రత, మరికొన్ని ప్రాంతాల్లో వర్షాల ప్రభావం ఉంటుందని తెలిపారు. విదర్భ నుంచి తెలంగాణ, రాయలసీమ, తమిళనాడు మీదుగా కొమోరియన్ ప్రాంతం వరకు ద్రోణి విస్తరించి ఉందని.. దీని ప్రభావంతో రేపు పార్వతీపురం మన్యం, అల్లూరి, పోలవరం, విశాఖపట్నం జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయని తెలిపారు.

2లో..

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్



2లో..

కొనుగోళ్లు లేక అన్నదాతల ఆగమాగం

శనగ పంట చేతికి వచ్చినా కొనుగోళ్లు ఏవీ

సదాశివపేటలో రైతులను పరామర్శించిన కెటిఆర్

# అనేక తలాల మమేక సృజన

తల్లావజఝల పతంజలి శాస్త్రి గారి సజావు వాక్యాల్లోని మెలికలు మెల్లిగా గానీ అందవు. ఐఱవస్త్రవ్ఱఒ, ఎఱఎవ్ఱఒ (కథ చెప్పటం, చూపటం) అనే ఈ రెండు కథన ప్రక్రియలనూ ఏకకాలంలో నిర్వహించడమే గాక వారి వాక్యం, ఒక విశ్లేషణా స్వరాన్ని కూడా కాంతిలా తనకు చుట్టుకుని వస్తుంది కాయితం పైకి. సమీక్షాస్వరగర్భితమైన లిఖితశబ్దం వీరి వచనం. కథా వస్తువుకు తగిన భాషా సామగ్రిని నిర్మించుకున్న ఇంజనీయర్ పనితనముంటుంది వీరి సాహిత్యంలో.

'పతంజలి శాస్త్రి కథలు' పుస్తకానికి రాసిన ముందుమాటలో "కొన్ని కథల వెనక రచయిత ధుమధుమలాడే ముఖం కనిపిస్తుంది" అంటారు కె.ఎన్.వై. పతంజలి (చిన్న పతంజలి). పర్యావరణ అపహరణం, నీచ రాజకీయాలు, ఆధునిక మానవుడి నిస్సార మనస్తత్వం, జ్వాల నిద్రపోయి పొగచూరు పట్టిపోయిన మానవ సంబంధాలు... స్థూలంగా వీరి ధర్మాగ్రహ కారణాలు అనుకోవచ్చు. "వ్యంగ్యం నా శరీరంలో గుచ్చుకున్న బాణం, అది తీస్తే నా ప్రాణం పోతుంది" అన్న కీర్క్‌గార్డ్ మాట కూడా గుర్తురాక మానదు పతంజలి గారిని చదువుతుంటే. పదునైన వ్యంగ్యం వీరి వాక్యంలో దాక్కున్న బాణం.

వ్యంగ్యం, ఆగ్రహం కాలక్రమేణా నిర్వేదంతో వినపడటం, నిర్వేదం మెల్లిగా తాత్త్వికతతో కూడిన సంయమన వాక్కులోకి చేరటం రచనల సహజ పరిణామక్రమం. ఇది అంచెలంచెలుగా జరుగుతుంది. సాహిత్యసృష్టికై రగిలించిన అగ్నిని నియంత్రించే కళే రచయిత క్రాఫ్ట్ -- ౧బఱఅఱఅస్త్ర్ ష్ట్రవ టఱతీవ.

'రామేశ్వరం కాకులు' కథాసంపుటిలో 'వెన్నెల వంటి వెలుతురు గూడు', 'ఉర్వి' సౌష్ఠవమైన కథలుగా నిలబడుతూనే, దీర్ఘకవితలనిపించుకోగల రచనలు. 'వెన్నెలవంటి...'లో వస్తువు పురుషుని మనస్సు. రైలు ప్రయాణంలో ఎదురుసీట్లో నిద్రపోతున్న అందమైన స్త్రీతో రొమాంటిక్ ఊహలలో యథేచ్ఛగా విహరించటానికి సంకోచించని అతని మనసు, నూటఎనభై డిగ్రీల పరివర్తనం చెంది అదే స్త్రీలో మాతృదర్శనం చేసుకుందుకు ఒక్క నిమిషమే తీసుకున్న కథ అది. కానీ కథ చివర్లో "పాల సిరల వంటి మెత్తటి వేళ్ళు క్రాఫులో చొచ్చుకునిపోయిన హాయి" అని అతన్ని అనుకోనివ్వడంలో కదూ వ్యంగ్యం! స్త్రీని యువతిని చేసేదీ, తల్లిని చేసేదీ ఆమె తాలూకు ఒకే రూపవిశేషం. కానీ, తలకిందులైన ఆ దృష్టే అతని పరివర్తనానికి గుర్తు. ఈ రచయిత చేతిలో స్త్రీ పాత్రలు ఎక్కడా ఆక్షేపణలకు గురికాలేదు, ఒక్క 'గేదె మీద వాలిన పిట్ట' నవలలో 'పూర్ణ' లౌకికం, నేర్పరితనం గలది అనే ధ్వని వినిపించటం తప్ప.

మూడో నాలుగో పదాలతో వీరి వాక్యం ఏర్పరచిన బొమ్మ తన భౌతికరూపవిశేషాలతో, మానసిక స్థితితో మాత్రమే కాదు, దాని భూతభవిష్య కార్యకారణాలన్నిటితోటి, జన్మాంతర జాతకంతో సహా రూపం దాల్చి వచ్చేస్తుంది-- ("బోనులో పొదుగ్గా నుంచుని, దురదృష్టం, నిస్పృహ కలిసి పెట్టిన సంతకం లాంటి మనిషి"). మనుషులూ, స్పర్శేంద్రియ గ్రాహ్యమైన వస్తువులే కాదు, రూపం లేని స్థల, సమయాలు, భావాలు కూడా ఒక నిర్దిష్టమైన వ్యక్తిత్వంతో పరిచయమై అలా నిలబడి పోతాయి పాఠకుల స్మృతిలో. మనసూ నోరూ పెట్టుకుని మనతో మాట్లాడుతుంటాయవి. ఎండ, వెన్నెల, అపరాహ్ణం, కరువు, మేజాబల్ల, కుర్చీ, చెఱువు, పార్కు, చెక్కబల్ల, దాని మీద ముసలాయన, ఇలా అన్నిటికీ ఒక ముఖం, ఒక జూవతీంశీఱు (మూర్తిమత్వం) ఇచ్చి మర్యాద చేస్తుంది వీరి వచనం.

మరి వీరికి దేనితో పేచీ? మనిషి మూర్ఖత్వంతో, నిష్క్రియాపరత్వంతో పెద్ద పేచీ. వర్గ చైతన్యం, సామూహిక చైతన్యం, పాలకులకు, ప్రజలకు చైతన్యం అనేవి పాత నినాదాలు. చైతన్యం ఎప్పుడూ ఉంది, లేక కాదు. ప్రజల్లో అది సుప్తావస్థలో, పాలకుల్లో తామసరూపంలో ఉండటమే సమస్య. అదే వీరి కథలు మాట్లాడింది. ఖద్దరు చొక్కాల వెనక, ఖాకీ యూనిఫారంల వెనక, స్పిరిచువల్ శాలువాల వెనక ఉండిపోయిన మనిషి కొండకచో అయినా కాస్త కరగటం, స్వస్వరూప సహజమైన ఇంగితంలోకి అప్పుడప్పుడూ అయినా మేలుకోవటం అరుదయ్యేకొద్దీ వీరి కథలు పదును దేలుతుంటాయి.

'రామేశ్వరం కాకులు' కథలో 'పద్మావతి'లోని జీవుని వేదనకు ముగింపును రచించిన ఇన్‌స్పెక్టర్, ఏ రోగికి ఏ వైద్యం పనిచేస్తుందో తెలిసిన వైద్యుడు, ఆమె తోటి వారందరికీ రామేశ్వరానికి టికెట్లు కొనలేదతను. ఆమె అస్తిత్వ వేదనను వాడు చూడగలిగేలా చేసింది నిజానికి ఆమే. అతన్ని వాడి పోలీసుతనం నుంచి వొలిచి ("ఆమె చూపులు అతని ఖాకీ బట్టలను ఉల్లిపొరలా విడదీసాయి, అతని కంఠంలోని తీవ్రత వేపగాలిలో కలిసిపోయింది") మనిషిలోని కరుణను నిలబెట్టింది. ఆ కరుణే నిర్దయగా ఆమెను ఈ పనికిరాని లోకం వదిలి నడిసముద్రంలో మునగమంటుంది. అవును, ఆమెకు అప్పుడు కావలసింది అనుక్షణ ప్రాణభయాన్ని జయించగల నిర్దయే. ధైర్యమే.

కాలం లాగే మనిషి చేతనకూ అవధులను ఒప్పుకోదు వీరి రచన; తుది మొదలున్న జన్మ అనే పరిమిత పరిధికి లోబడి ఉండదు మనుషుల చైతన్యం వీరి దృష్టిలో. జన్మాంతర జ్ఞానంతో యేటిలో చేప ఈదినంత సులువుగా కాలాలనీదగల జీవులు తారసపడతారు ఈ కథల్లో. 'దీపాల పల్లె బోవాలె' కథలో వృద్ధుడికి అంత్యకాలంలో వస్తూపోతూవున్న స్మృతి బాల్యకాలపుది కాదు, అసలు ఈ జన్మదే కాదు.

కాలాన్ని, చైతన్యాన్ని తన అధీనంలో ఉంచుకోవడం తెలుసు 'కచ్ఛప సీత'కు, ఇంద్రియాలనే కాదు. లక్ష్మణుడి అరణ్యవాస కారణంగా విరహదుఃఖంలో పడిన ఊర్మిళను వెతుక్కుంటూ వచ్చి ఆమెకు అంతర్ముఖ విద్యను ఆచరణలో చూపి, ఆ సాధనలో ఆమెను నిలిపి నిష్క్రమించింది ఆధ్యాత్మగురువు 'సీత'.

'అతను' కథలో మనిషికి ఇతర మనుష్యులు కంప్యూటర్ తెర మీద జూఱఇవశ్రీం వంటివారు. తన జీవితం, తన తత్త్వము కూడా తనకు తెరమీది బొమ్మలు మాత్రమే. ఇతను అంతర్ముఖుడు కాదు. మానవ సహజమైన స్పందించే శక్తి లోపించిన అసంబద్ధ ప్రాణి. కామ్యూ నవలా పాత్ర 'మెర్సాల్ట్' యాంత్రిక వైఖరియే ఇతనిది. అస్తిత్వ నిరాకరణమే ఇతని అస్తిత్వ లక్షణం. ఇతను మళ్ళీ మనకు 'గేదె మీద వాలిన పిట్ట' నవలలో 'ఆదిప్రకాశ్'గా ఎదురుపడతాడు. మేధ తప్ప బుద్ధి పనిచేయని జీవి. పతంజలి శాస్త్రి గారి కథలది నిరీశ్వరవాదం కాదు. అలా అని ఆస్తిక్యవాదానికో, అస్తిత్వవాదానికో, అసంబద్ధవాదనకో కూడా పరిమితం అయిపోకుండా, వాదాలకతీతంగా మనిషి అస్తిత్వానికి ఒక అర్థాన్ని అన్వేషిస్తూ, దర్శిస్తూ సాగిన సాహిత్యం ఇది.

క్రియాశీలత వీరి మంత్రం. వీరి సిద్ధాంతం క్రియా యోగం. వీరి కథల ధర్మం (మతం) బౌద్ధం. "ధర్మం చర!" ధర్మాన్ని ఆచరించు! ధర్మబద్ధమైన కర్మ చేయడమే మనిషి ధర్మము అనేదే వీరి కథల మతము.

శాస్త్రి గారి 'భగవంతం కోసం' కథలోని మనిషి చేసిన వెతుకులాట అతనున్న గదిలోని టేబిల్ సొరుగులోని కొవ్వొత్తి, అగ్గిపెట్టె చూసాక ముగుస్తుంది. అస్తిత్వ చింతన చేయటానికైనా నిల్చున్నచోట దీపం వెలిగించుకోవాలి కదా ముందు మనిషి! ప్రాక్టికల్ అయితేనే వేదాంతమైనా ఆచరణీయం అనే జ్ఞానానికి తెరుచుకున్న కథ 'కిటికీలు'. ముదిమి ("శీతువు" అంటారాయన), మృత్యువు, దాని తర్వాతి అపరకర్మలు వీటికి తాకని దూరంలో నిల్చుని చాలా దగ్గరగా రచయిత చూడగలిగిన విధంలో గొప్ప శాంత విచారణ కనపడుతుంది. తీవ్ర ధిక్కార స్వరం 'యువరానర్'ది. ఈ కథలో ఉద్వేగాల వ్యక్తీకరణలు ప్రచ్ఛన్నంగా ఉండవు. మొదటి వాక్యం నుండీ చివరి బిందువు వరకూ రూపం దాల్చిన తీవ్ర ఆగ్రహమే. ప్రాజెక్టు కుంభకోణం బద్దలై కుతకుతలాడుతున్న ఆఫీస్‌లో, బైరాగి కవిత్వం చదువుతూ "నక్సలిజం ప్రాక్టీస్ చేసే ట్రైబల్ పీపుల్ గూఢచారి" ఒకడుంటాడు, అతనే 'బాలి'. ఆఫీస్ ఫైళ్లు తడిపి ఆఫీసర్తో మూడు చెఱువుల నీళ్ళు తాగించాడు. ఎప్పుడు పేలుతుందో తెలియని డైనమైట్ మీద కూచున్న కథ ఇది! 'ఆమెదనంతపురం', 'కతలవ్వ', కథల్లో విషయాలు రాయలసీమ నీళ్ళకరువు, కాటకము. వాటి కథనానికి వాడిన అలెగరీ పతంజలి గారి మరొక గొప్ప పనిముట్టు. కథలో పిల్లల అవసరం ఎంత! మోడర్న్ ఫేబుల్ వంటి పనిముట్టు ఎంత అవసరమో పిల్లల ఉనికికీ అక్కడ అంతే అవసరం. పెద్దవాళ్ళకు బుద్ధి చెప్పటానికి పిల్లలసాకు కావాలి. 'తురక పాలెంలో దేవకన్యలు' శుద్ధ ముగ్ధ మార్మిక సౌందర్యంతో వచ్చిన కథ. పల్లెలు మురికి అనుకునే పిల్లలకు వాటి మహత్వం చూపించేందుకు మిథ్‌లా సాగిన కథనం. 'కదిరమ్మ పేరంటాలు' నిరాశలు కనే కల.

ఈ కథల్లోని క్రాఫ్టే సంపన్నమైంది. వ్యావహారిక బుద్ధికి కనపడే కథ ఒకటి, పిల్లలకు మాత్రమే సాధ్యమయ్యే అలోక దృష్టికి అందే కథ ఒకటి, రెండుతలాలలో రెండు విడివిడి కథలను నడుపుతుంది కథనం. కలలు, అధివాస్తవికత, మార్మికత, వివిధ తలాలలో పనిచేసే మనిషి చేతన... వీటిని వీరి కథలు విస్తారంగా వాడుకున్నాయి. తర్కమూ తాత్త్వికత, ఆధునిక స్పృహ ప్రాచ్యవిజ్ఞానము, వాస్తవము కల్పనా ఇలా పలు విరుద్ధాల జతలు సమన్వయంతో కలిసిన చోట జరిగిన సృష్టి పతంజలి శాస్త్రి గారి సాహిత్యం.

# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతుని చచ్చే వరకు వేధిస్తోందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. శనగ పంట వచ్చి.. నెల రోజులైనా ఇప్పటి వరకు ఆ పంటను ప్రభుత్వం కొనుగోలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా ఇప్పటి వరకు సరిగా ఇవ్వలేదన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో కేటీఆర్ మాట్లాడుతూ.. అన్ని పంటలు కొనుగోలు చేస్తామని చెప్పి రైతులను ఈ ప్రభుత్వంలోని నేతలు పచ్చి మోసం చేశారని విమర్శించారు.రాష్ట్రంలో ఏ పంట కూడా సరిగ్గా కొనుగోలు చేయడం లేదంటూ ప్రభుత్వ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. 95 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయాల్సి ఉండగా.. కేవలం 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యమే కొనుగోలు చేశారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఇప్పటికి ప్రారంభించ లేదన్నారు. ధాన్యం దళారుల పాలు చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కేటీఆర్ కుండ బద్దలు కొట్టారు. సీఎం కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతు బంధు వేశారని కేటీఆర్ గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు చేయవద్దని ఈ ప్రభుత్వం ఆలోచన అని చెప్పారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో భారీ కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరోపించారు. అందుకే ఈ ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయని వివరించారు. సీఎం, మంత్రులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎప్పుడైనా సందర్శించారా..? అని ఈ సందర్భంగా రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎంకి భూముల కొనుగోళ్లు, రియల్ ఎస్టేట్‌పై ఉన్న శ్రద్ధ రైతు సమస్యలపై లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడదెబ్బ, పిడుగులు, గుండెపోటు తదితర కారణాలతో రైతులు చనిపోతుంటే ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి దామోదర రాజనర్సింహ రాసిన లేఖతో రైతులపై ఈ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో తెలుస్తోందన్నారు. రాబోయే వారం రోజుల్లో అన్ని కొనుగోలు కేంద్రాలు తిరిగి రైతులకు ధైర్యం చెబుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. అవసరం అయితే తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేపడతామన్నారు. ధాన్యం కొనుగోలు చేసే వరకు ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ఆ క్రమంలో ఈ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. ఇకపోతే సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్‌పై కెటిఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలను కొనకుండా గోస పుచ్చుకుంటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని రైతులకు కేటీఆర్ భరోసా ఇచ్చారు. రైతులకు సమయానికి రైతుబంధు వేసిన చరిత్ర కేసీఆర్‌ది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలను కొనకుండా అన్నదాతలను వేధిస్తోందని అన్నారు. ఆంక్షలు లేకుండా పంటలు కొన్న ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధరకు పంటను కొనుగోలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. వరి, జొన్నలు, శనగ పంటలకు మద్దతు ధర ఇవ్వడం లేదని తెలిపారు. రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ కదం తొక్కుతుందని పేర్కొన్నారు. రాబోయే వారం రోజుల పాటు కొనుగోలు కేంద్రాలను పరిశీలిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులంతా కొనుగోలు కేంద్రాల వద్ద నిరసన తెలియజేయాలన్నారు. తహశీల్దార్, ఆర్డీవోలకు వినతిపత్రాలు ఇవ్వాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీద్దామని అన్నారు.

# దేశమంతా డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం

మొదటి పేజీ తరువాయి

దేశమంతా ఇక డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. పశ్చిమబెంగాల్‌లో ఎన్నో అరాచకాలు జరిగాయని.. బంగ్లా చొరబాటు దారులకు దారులు మూసుకుపోయాయని సంజయ్ కుమార్ పేర్కొన్నారు. దేశం అంతా బీజేపీని కోరుకుంటోందని ఉద్ఘాటించారు. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని సీఎం
రేవంత్‌రెడ్డి కలలు కంటున్నారని అన్నారు. సీఎం ఎక్కడికి వెళ్తే.. అక్కడ కాంగ్రెస్‌కు ఓటమినేనని ఎద్దేవా చేశారు. కేరళంలో ప్రభుత్వంపై వ్యతిరేకత ఉండటంతోనే.. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు కొంత అనుకూలంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ రావాలని ప్రజలు కోరుకున్నారని అన్నారు. బీజేపీకి అసలు ప్రచారకర్త రాహుల్ గాంధీనేనని బండి సంజయ్ సెటైర్లు గుప్పించారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన రాజకీయాలు చేసేందుకు ప్రయత్నించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తమిళనాడు సీఎం స్టాలిన్‌కు ఈ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టులాంటివని బండి సంజయ్ అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లోనూ మోదీ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్లు రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ దుకాణంలో జరిగిన కాల్పుల ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పాల్సింది పోయి.. ఈ ఘటనను రాజకీయ కోణంలో చూస్తున్నారని విమర్శించారు. దుకాణం యాజమాన్యంతో మాట్లాడానని, బాధితులకు అండగా నిలవాలని కోరానని అన్నారు.

# నటులు తలుచుకుంటే చరిత్ర తిరగరాయగలరు.. : బాలకృష్ణ

అమరావతి: బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో గెలిచిన ఎన్డీఏకు హిందూపురం ఎమ్మెల్యే, సినీ



నటుడు బాలకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. మోదీ, అమిత్ షా సారథ్యంలోనే నవ భారత నిర్మాణం సాధ్యమన్నారు. ఇక తమిళనాడులో విజయం సాధించిన టీవీకే అధినేత విజయ్‌కు అభినందనలు తెలిపారు."ఎన్టీఆర్, ఎంజీఆర్ ప్రభంజనాన్ని విజయ్ తీసుకొచ్చారు. నటులు తలుచుకుంటే చరిత్ర తిరగరాయగలరని మరోసారి నిరూపించారు. గతంలో ఎన్టీఆర్, ఎంజీఆర్ ఇదే విషయాన్ని నిరూపించారు. తమిళ ప్రజల ఆశలు నెరవేర్చటమే ఆశయంగా విజయ్ పాలన సాగాలి" అని బాలకృష్ణ అన్నారు.

# ఈ ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

వారికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. వారి కలలను, ఆశయాలను నెరవేర్చడానికి సాధ్యమైనంత మేర కృషి చేస్తాం. సమాజంలోని అన్ని వర్గాలకూ అవకాశాలు, గౌరవాన్ని కల్పించే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. అస్సాంలో సాధించిన గెలుపు.. అభివృద్ధికి, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి మేం చేస్తున్న ప్రయత్నాలకు లభిస్తున్న మద్దతును చాటిచెబుతోంది" అని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

కార్యకర్తల కృషి లేకపోతే బెంగాల్‌లో ఈ చరిత్రాత్మక విజయం సాధ్యమయ్యేది కాదని ప్రధాని మోదీ అన్నారు. ఏళ్ల తరబడి వారు క్షేత్రస్థాయిలో శ్రమించారని, ఎన్నో ప్రతికూలతలను అధిగమించారని.. వారే తమ పార్టీకి అసలైన బలమని చెప్పారు. కేరళలో విజయంపై యూడీఎఫ్‌కు అభినందనలు తెలిపారు. వికసిత్ కేరళ కోసం కేంద్రం తరఫున సహకారం కొనసాగిస్తామన్నారు. పుదుచ్చేరిలో ఎన్.రంగసామి సర్కారు పనితీరు ఆధారంగా ఓటర్లు ఎన్డీయేకు మరోసారి అధికారాన్ని కట్టబెట్టారని పేర్కొంటూ.. కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే గొప్ప విజయం..

మొదటి పేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్ వాసుల నమ్మకాన్ని గెలుచుకోవడంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా గత కొన్ని సంవత్సరాలుగా చేసిన కృషి ఇప్పుడు ఫలితాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా నరేంద్ర మోదీ, అమిత్ షా, భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తదితరులకు పవన్‌కల్యాణ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఇక తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని టీవీకేకు మెజారిటీ స్థానాలను అందించి.. సింహభాగం ప్రజలు ఆయన వైపు మొగ్గు చూపారని పవన్ అన్నారు. పార్టీని స్థాపించిన అనతి కాలంలోనే గొప్ప విజయాన్ని సాధించిన విజయ్‌ని మనసారా అభినందించారు. ఈ ఎన్నికల్లో అన్నాడీఎంకే, భాజపా కూటమి పోరాటం బలమైనదేనన్నారు.

# కింగ్ మేకర్ కాదు 'కింగే'..

మొదటి పేజీ తరువాయి

నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) చీఫ్ విజయ్(ఎఱఅయిఎ) సంచలనం సృష్టించారు. తమిళ రాజకీయాల్లో అసాధ్యమనుకున్నది సుసాధ్యం చేసి చూపించారు. పార్టీని స్థాపించిన కేవలం రెండేళ్లకే చరిత్ర లిఖించారు. టీవీకే ఏర్పాటు తర్వాత తొలిసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో (ఖుఎఱశ్రీ చీఱఎబ ూంంవఎశ్రీఎ జుశ్రీవష్ఱశీఅం) ప్రజలతో 'విజిల్' వేయించి మెజార్టీ స్థానాలు గెలవడం ద్వారా అటు సినిమాల్లోనే కాదు.. ఇటు పాలిటిక్స్‌లోనూ 'సూపర్ హిట్' కొట్టారు. పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గాల నుంచి బరిలోకి దిగిన విజయ్.. రెండు చోట్లా తన సమీప ప్రత్యర్థులను ఓడించి సత్తా చాటారు.

**కింగ్ మేకరే అన్నారు.. కానీ..!**

కొన్ని ఎగ్జిట్‌పోల్స్, కొందరు రాజకీయ విశ్లేషకులు ఈ ఎన్నికల్లో విజయ్ ప్రభావం అంతగా ఏమీ ఉండకపోవచ్చని.. ఆయన ఓట్లు చీలుస్తారని, ఒకవేళ హంగ్ వస్తే ఆయన కింగ్‌మేకర్ అవుతారంటూ రకరకాల అంచనాలను వెలువరించారు. కానీ, వాటన్నింటినీ తారుమారు చేస్తూ టీవీకే అనూహ్యంగా అత్యధిక స్థానాలు గెలుచుకొని ఆయన కింగ్‌గా అవతరించడం ఇప్పుడు దేశమంతా హాట్‌టాపిక్ అయింది. ఇప్పటివరకు వచ్చిన ఫలితాలను చూస్తే.. మొత్తం 234 సీట్లకు గాను టీవీకే 100కి పైగా స్థానాల్లో గెలుపు/ఆధిక్యంలో ఉండగా.. అధికార డీఎంకే కూటమి 70కి పైగా, అన్నాడీఎంకే కూటమి 50కి పైగా స్థానాల్లో గెలుపు/ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. ఈ అపూర్వ విజయంతో మంచి జోష్‌లో ఉన్న టీవీకే శ్రేణులు, నేతలు ప్రభుత్వ ఏర్పాటు దిశగా ముమ్మర కసరత్తు చేస్తున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే విజయ్ మే 7న సీఎంగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉన్నట్లు వార్తలొస్తున్నాయి.

**తన కారు డ్రైవర్ కొడుకుకు సీటిచ్చి..**

విజయ్ అత్యంత సామాన్యులకే సీట్లు కేటాయించడం ద్వారా తనదైన మార్కు చూపించారు. అలా ఎంచుకున్న వ్యక్తి చేతుల్లోనే సీఎం స్టాలిన్ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. రాజకీయ వారసత్వానికి భిన్నంగా విజయ్ క్షేత్రస్థాయి కార్యకర్తలకే సీట్లు ఇవ్వడంతో ప్రజలూ భిన్నంగా ఆలోచించారు. తన వద్ద దాదాపు 30 ఏళ్లుగా కారు డ్రైవర్‌గా పనిచేసి, ప్రస్తుతం సహాయకుడిగా కొనసాగుతున్న రాజేంద్రన్ కుమారుడు శబరినాథన్‌ను చెన్నైలోని విరుగంబాక్కం నియోజకవర్గం నుంచి విజయ్ బరిలో దించగా.. డీఎంకే అభ్యర్థిపై ఆయన ఆధిక్యంతో స్పష్టమైన విజయం దిశగా దూసుకెళ్తుండటం విశేషం.

**ఆటోడ్రైవర్ అపూర్వ విజయం..**

అలాగే, రోయపురం నియోజకవర్గంలో ఓ ఆటో డ్రైవర్‌కు విజయ్ సీటు ఇచ్చారు. ఈ స్థానం నుంచి బరిలో నిలిచిన ఆటో డ్రైవర్ కె.విజయ్ ధాము శక్తిమంతమైన రాజకీయ వారసత్వం కలిగిన వ్యక్తులనే ఓడించి అద్భుత విజయం సాధించారు. ఐదు సార్లు ఎమ్మెల్యే డా.జయకుమార్ (అన్నాడీఎంకే), మాజీ మంత్రి రెహ్మాన్ ఖాన్ తనయుడు సుబైర్ ఖాన్‌లను ఓడించి సరికొత్త రికార్డు నెలకొల్పారు. విజయ్ ధాముకు మొత్తంగా 59,091 ఓట్లు రాగా.. తన సమీప ప్రత్యర్థి, డీఎంకే అభ్యర్థిపై 14,249 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం విశేషం.

# రాష్ట్రంలో మరో మూడ్రోజులు భిన్న వాతావరణ పరిస్థితులు

మొదటి పేజీ తరువాయి

అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు.. శ్రీకాకుళం, విజయనగరం, పశ్చిమగోదావరి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. మరోవైపు మరికొన్ని జిల్లాల్లో ఎండల తీవ్రత, వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. ఇవాళ 16 జిల్లాల పరిధిలోని 74 మండలాల్లో 41 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. కృష్ణా జిల్లా పెద్దపారుపూడిలో అత్యధికంగా 43.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# ఈ ఫలితాలను చూస్తే.. తెలంగాణలోనూ భాజపాదే అధికారం:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ప్రజలు ఇండియా కూటమికి బుద్ధి చెప్పారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. ఈ ఫలితాలను చూస్తే తెలంగాణలోనూ భాజపా అధికారంలోకి వస్తుందనేది స్పష్టమవుతోందని వ్యాఖ్యానించారు. గత 33 ఏళ్లు కమ్యూనిస్టులు, 15 ఏళ్లు తృణమూల్ పాలించిన బెంగాల్ కోటలో భాజపా విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు.

అస్సాంలో మూడోసారి భాజపా కూటమి అధికారంలోకి వస్తోందన్నారు. కుటుంబ రహిత, అవినీతి రహిత పాలన అందించాం కాబట్టే.. అస్సాంలో మళ్లీ తమ పార్టీ విజయం సాధించిందని తెలిపారు. ఉత్తరాది, దక్షిణాది వైషమ్యాలు సృష్టించిన ఇండియా కూటమికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. తమిళనాడులో అధికార డీఎంకే పార్టీ తుడిచి పెట్టుకుపోతుందన్నారు.

కూకట్‌పల్లి నుంచి మైనార్టీలు భాజపాలో చేరారని.. ముస్లిం మహిళలు మోదీని పెద్దన్నగా భావిస్తున్నారన్నారు. మే 10న పరేడ్ మైదానంలో జరిగే బహిరంగ సభకు పెద్దఎత్తున జనం తరలిరావాలని పిలుపునిచ్చారు

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కో ఆప్షన్ సభ్యుల ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే కుంభం

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

భూధాన్ పోచంపల్లి పట్టణంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మరియు కో-ఆప్షన్ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా కొత్తగా ఎంపికైన కో-ఆప్షన్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయగా,వారికి ఎమ్మెల్యే హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని,ప్రతి సమస్యను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ముఖ్యంగా రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం,తాగునీటి సరఫరా మెరుగుదల, పారిశుధ్య నిర్వహణ,వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని



ఎమ్మెల్యే ప్రస్తావించారు.పట్టణ ప్రజలకు ఆధునిక సదుపాయాలు అందేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు.మున్సిపల్ పాలనలో పారదర్శకత,సమర్థత,బాధ్యతాయుత వైఖరి అత్యంత కీలకమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు,సూచనలను గౌరవంగా స్వీకరించి వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రజలతో నిరంతర సంబంధాన్ని కొనసాగించాలని అధికారులకు మరియు ప్రజాప్రతినిధులకు సూచించారు. అధికారులు ,ప్రజా ప్రతినిధులు, సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేస్తేనే పట్టణం సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.భూధాన్ పోచంపల్లి పట్టణాన్ని అభివృద్ధి పరంగా ఆదర్శంగా నిలబెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని,ప్రభుత్వ సహకారం పూర్తి స్థాయిలో అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం అవుతాయని తెలిపారు.అనంతరం కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన భువనగిరిలో నిర్వహించబోయే మెగా జాబ్ మేళా పోస్టర్‌ను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# రైతు డిక్లరేషన్ హామీలు వెంటనే అమలు చేయాలి

**●రైతు రక్షణ సమితి కరీంనగర్ హనుమకొండ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్**

**ఎల్కతుర్తి, మే 04(జనసముద్రం)**

రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్న నేపథ్యంలో, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రైతు డిక్లరేషన్‌లోని హామీలను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకు ఇచ్చిన హామీలు కేవలం ఎన్నికల వాగ్దానాలుగా మిగిలిపోకుండా వాటిని ఆచరణలోకి తీసుకురావడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం స్పష్టమైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం ఆలస్యం చేయకూడదని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు కనీస మద్దతు ధరలు పెంపు, పంటల కొనుగోలు భరోసా కల్పించడం, వ్యవసాయ ఖర్చులను తగ్గించడం, ఎరువులు మరియు నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచడం వంటి అంశాలపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడులు పెరగడంతో రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇదే సమయంలో, ఈ నెల 6వ తేదీన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రైతు సంగ్రామ సభకు తెలంగాణ రైతు రక్షణ సమితి పూర్తి మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం జరిగే ప్రతి పోరాటానికి తమ సంఘం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.రైతుల హక్కుల సాధన కోసం ప్రభుత్వం వెంటనే చొరవ చూపి, ఇచ్చిన హామీలను అమలు చేస్తేనే రైతుల జీవన స్థితి మెరుగుపడుతుందని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం అవుతాయని హింగే భాస్కర్ హెచ్చరించారు.



# మైక్రో ఫైనాన్స్ బాధితులకు అండగా.ఆర్ టి ఐ ఎస్ ఎస్: డిజిపి తో కె. బాబురామ్ నాయక్ భేటీ

**●సానుకూలంగా స్పందించిన డిజిపి**

**జన సముద్రం న్యూస్ మే 4.దేవరకొండ. జిల్లా. నల్గొండ**

1,000 కోట్ల కుంభకోణంపై సమగ్ర విచారణకు వినతి సానుకూలంగా స్పందించిన

తెలంగాణ రాష్ట్రంలో వెలుగుచూసిన భారీ మైక్రో ఫైనాన్స్ కుంభకోణం (మల్టీపర్పస్ నెట్‌వర్క్ మార్కెటింగ్ చైన్ సిస్టమ్) బాధితులకు న్యాయం చేకూర్చడమే లక్ష్యంగా రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ (ఆర్ టి ఐ ఎస్ ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు కె. బాబురామ్ నాయక్ ఈరోజు రాష్ట్ర డిజిపి ని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ భారీ స్కామ్ వల్ల సుమారు 1,000 కోట్ల మేర నిధుల గోల్‌మాల్ జరిగిందని, దీనివల్ల ముఖ్యంగా నిరుపేద గిరిజన,



దళిత మరియు వెనుకబడిన వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని కె. బాబురామ్ నాయక్ డిజిపి దృష్టికి తీసుకువెళ్లారు.ప్రెస్ నోట్ ప్రధాన అంశాలుసమగ్ర విచారణకు విజ్ఞప్తి ఈ కేసులో లోతైన దర్యాప్తు జరిపి, బాధ్యులైన నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కె. బాబురామ్ నాయక్ కోరారు.ఆస్తుల జప్తు: నిందితుల ఆస్తులను వెంటనే అటాచ్ చేసి, ఆ సొమ్మును బాధితులకు తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.బాధితులకు భరోసా: ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన బాధితుడు మరియు కీలక సాక్షి రామవత్ రమేష్‌తో పాటు ఇతర సాక్షులకు పోలీస్ శాఖ రక్షణ కల్పించవలసిందిగా కోరారు.

**.డిజిపి స్పందన:**

ఆర్ టి ఐ ఎస్ ఎస్. బృందం అందించిన వివరాలపై డిజిపి సానుకూలంగా స్పందించారు. ఈ కేసును త్వరితగతిన దర్యాప్తు చేయిస్తామని, బాధితులకు కచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. సాక్షులకు రక్షణ కల్పించే విషయంలో పోలీస్ శాఖ సానుకూలంగా ఉందని తెలిపారు.పాల్గొన్న ప్రతినిధులుకె.బాబురామ్ నాయక్ తో పాటు ఈ బృందంలో రామవత్ రమేష్ (కీలక సాక్షి) రమేష్ (ఆర్ టి ఐ ఎస్ ఎస్ స్టేట్ లీగల్ సెల్ ప్రతినిధి), ఎం. రామకోటి మరియు ఆర్. హనుమా బాధిత ప్రతినిధులు పాల్గొన్నారు.

# భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు

**●గాడి శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి**

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**

బీబీనగర్:-భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12000/- వేల రూపాయలు ఇస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తయి నేటికీ ఇచ్చిన హామీనీ అమలు చేయలేదని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ ఆరోపించారు.సోమవారం రోజున బీబీనగర్ మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రీనివాస్ ప్రారంభించి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి వి బి జి రాంజీ పేరుతో కొత్త బిల్లును తీసుకొచ్చిందన్నారు.పాత పద్ధతిలో ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని,ఉపాధి హామీ పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు త్రాగునీరు,మెడికల్



కిట్లు,టెంటు,పారా,గడ్డపార,వంటి సౌకర్యాలు కల్పించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి 800/రూపాయలు ఇవ్వాలని,రెండు వందల రోజులు పని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శ్రీరాములు మండల అధ్యక్షులు, కొలిచెలిమే ప్రసన్న,అండాలు, సత్తమ్మ, బాలమని, పేరబోయిన, కేతమ్మ, సుగుణమ్మ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్‌లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సు

**●సీసీ కెమెరాల ఏర్పాటు పై సర్పంచులకు సూచనలు**

**ఎల్కతుర్తి మే 04(జనసముద్రం)**

ఎల్కతుర్తి మండలం పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులకు మాదక ద్రవ్యాల (డ్రగ్స్) నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ స్థాయిలో డ్రగ్స్ వ్యాప్తిని అరికట్టడంలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో ముఖ్యమని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఏసీపీ ప్రశాంత్ యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు గ్రామాల్లో చైతన్యం కల్పించాలని సర్పంచులకు సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డ్రగ్స్ వినియోగం వల్ల



వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబాలు, సమాజం కూడా తీవ్ర నష్టాలను ఎదుర్కొంటుందని హెచ్చరించారు.అదేవిధంగా గ్రామాల్లో భద్రతను పెంపొందించేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు అత్యవసరమని వివరించారు.ప్రధాన రహదారులు, గ్రామ ప్రవేశ మార్గాలు, పాఠశాలలు, మార్కెట్ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాల నియంత్రణలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, వీరనారాయణపురం సర్పంచ్ శ్రీధర్ రావును ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి




శాలువాతో సన్మానించారు.సర్పంచుల తరపున శ్రీధర్ రావు మాట్లాడుతూ పోలీస్ శాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐ నరసింహారావు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.గ్రామాల్లో భద్రత – – సమాజం బాధ్యత అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్‌లో సర్పంచులకు సన్మానం

**●పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘన కార్యక్రమం**

**ఎల్కతుర్తి, మే 04(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం లో సోమవారం ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్‌లో ఎస్హెచ్ఓ కార్యక్రమం భాగంగా మండలంలోని గ్రామ సర్పంచులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను గౌరవించి, గ్రామాభివృద్ధిలో వారి పాత్రను ప్రశంసించారు.ఈ సందర్భంగా సీఐ పులి రమేష్ గౌడ్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్‌హెచ్‌ఓ) నరసింహారావు కలిసి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులను శాలువాలతో సన్మానించారు. గ్రామ స్థాయిలో శాంతి భద్రతల పరిరక్షణలో సర్పంచుల సహకారం ఎంతో కీలకమని పోలీస్ అధికారులు పేర్కొన్నారు.ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో నేరాల నివారణ, ప్రజల్లో చైతన్యం కల్పించడం, ప్రభుత్వ




పథకాల అమలు వంటి అంశాల్లో సర్పంచులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పరస్పర సమన్వయం అవసరమని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచులు పోలీస్ శాఖతో కలిసి పనిచేసేందుకు తమ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

# ఘట్కేసర్ రైల్వే వంతెన పూర్తి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేపించాలి

**---మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్**

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**

ఘట్కేసర్ డివిజన్ పరిధిలో రైల్వే వంతెన పూర్తి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేపించాలని కోరుతూ మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు మరియు ఇంచార్జి తోటకూర వజ్రష్ యాదవ్ ఆధ్వర్యంలో ఐటీ శాఖ మంత్రి దూదిల్ల శ్రీధర్ బాబుని కలిసిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్బంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ రైల్వే గేటు వంతెన పనులు ఆగిపోయాయి.వంతెన కాంట్రాక్టర్ బకాయిలు రూ. 4,18,12,089/- చెల్లించాలని కోరారు.నిలిచిపోయిన పనుల వల్ల



ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఐటీ శాఖ మంత్రి దుద్దేళ శ్రీధర్ బాబుకి ఈ సమస్యను పరిష్కరించమని విజ్ఞప్తి చేశామని కోరగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలో ఈ సమస్య పై చర్చించి నిధులు ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారని,కావున ప్రతి ఒక్కరు మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,యువత రైల్వే వంతెన నిర్మాణం కోసం కృషి చేయాలని మన మంతా మన ఊరు అభివృద్ధి కోసం అందరం కలిసి నిస్వార్ధంగా ముందుకు వెళ్లాలని కోరారు.ఈ సందర్బంగా మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్ కి,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలిపిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్, కుతాది రవీందర్,మాజీ సర్పంచ్ దక్కి రమేష్, మాజీ డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, మాజీ ఉపాధ్యక్షులు నాగరాజు, మైనార్టీ అధ్యక్షులు ఫరూక్,యూత్ అధ్యక్షులు బొక్క సంజీవ్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్, వెంకటనారాయణ,సాల్లూరి నర్సింగ్ రావు, సీనియర్ నాయకులు కాయుమ్,రామకృష్ణ యాదవ్, కేశవపట్నం ఆంజనేయులు పంతులు, శశిధర, శివదీపక్,మడిపడిగే శంకర్,రవి, ఫాయుమ్, విజయ్, తన్నేరు హరీష్,సారా శ్రీనివాస్, మోహన్ ,ప్రవీణ్, శివరాత్రి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘట్కేసర్ రైల్వే వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**●ముఖ్యమంత్రికి,మంత్రి శ్రీధర్ బాబుకి,డిసిసి అధ్యక్షుడికి,మాజీ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు**

**●-మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్**

**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:**



ఘట్కేసర్ రైల్వే వంతెన నిర్మాణం కోసం నిదులు మంజూరు చేయాలనీ కోరుతూ వినతి పత్రాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసిన మేడ్చల్ మల్కాజ్ గిరి డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్.వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకి,డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రష్ యాదవ్ క,మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఘట్కేసర్ మునిసిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.

# ఆరోగ్యంపై అవగాహన -- రైతులకు సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీ

**జనసముద్రం న్యూస్, కోహెడ, మే 4:( కోహెడ ప్రసాదరావు)**

కోహెడ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈ రోజు "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అధికారి సతీష్, కోహెడ గ్రామ సర్పంచ్ బండెల సుజాత ముఖ్య అతిథులుగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా అధికారులు రైతులకు మట్టి ఆరోగ్య నిర్వహణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మట్టి పరీక్షలు చేయించుకొని, అందిన నివేదికల ఆధారంగా ఎరువులను వినియోగించడం ద్వారా పంట దిగుబడి , నాణ్యత పెరుగుతుందని తెలిపారు. అధికంగా రసాయన ఎరువులు వాడటం వల్ల మట్టి నాణ్యత తగ్గుతుందని, సమతుల్య ఎరువుల వినియోగం మరియు సేంద్రీయ పద్ధతులు అనుసరించాలని సూచించారు.అలాగే, రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సాయిల్ హెల్త్ కార్డుల ప్రాముఖ్యతను వివరించి,



కార్యక్రమంలో వాటిని పంపిణీ చేశారు. ఈ కార్డుల ద్వారా భూమిలోని పోషకాల స్థితి తెలుసుకొని, శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించడం ద్వారా ఖర్చులు తగ్గి లాభాలు పెరుగుతాయని అధికారులు తెలిపారు.కార్యక్రమంలో రైతుల సమస్యలు, పంటల పరిస్థితి, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించగా, రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ శ్రీధర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో స్వామివారిని దర్శించుకున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 5**

కూకట్‌పల్లి ఎమ్మెల్యే శ్రీ మాధవరం కృష్ణారావు సోమవారం నాడు శ్రీశైల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి నీ దర్శించుకున్నా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తో పాటు పలువురు ప్రముఖులు, అనుచరులు కూడా స్వామివారి దర్శనానికి విచ్చేశారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కి



దేవస్థానం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు ఎమ్మెల్యే కి శేషవస్త్రం, లడ్డు ప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు

# జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేయాలి

- ప్రభుత్వ భూములను భూమిలేని పేదలకు పంచాలి
- వ్యవసాయ కార్మిక రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**




ఆలేరు:-జిల్లాలో ఐదు మండలాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి జిల్లావ్యాప్తంగా పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాదారు పాసుబుక్కులు ఇచ్చి,మిగులు భూములను భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామ పరిధిలోని కే.బి.ఆర్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల 11వ మహాసభ బొమ్మకంటి లక్ష్మీనారాయణ,కేతావత్ లక్ష్మి అధ్యక్షతన జరగగా ఈ మహాసభకు ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రోజురోజుకు గ్రామాలలో ఫామ్ హౌస్ ల పేరుతో,తోటల పేరుతో మళ్లీ కొంతమంది దగ్గరికి వందలాది ఎకరాల భూమి పోగవుతుందని విమర్శించారు.రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో పంటలు పండే భూములను కూడా పడవ పెట్టి ఆహార కొరతను కూడా సృష్టిస్తున్నారని విమర్శించారు.నాడు సాయిధ రైతాంగ పోరాటంలో దున్నేవాడికి భూమి కావాలనే నినాదంతో భూస్వాముల భూములు గుంజి పేదలకు పంచారని తెలిపారు.ఇంకా జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములను మరియు వివిధ పేర్లతో వందల ఎకరాల భూములను పోగు చేసుకుంటున్నా వారి వద్ద నుండి గుంజి రానున్న కాలంలో పేదలకు పంచుతామని తెలిపారు.పాలకులు మారుతున్న పేదల బతుకులు మారడం లేదని,గత 20 సంవత్సరాలుగా కనీస వేతనాల చట్టం అమలు చేయకుండా కూలీల పొట్టలు కొడుతున్నారని విమర్శించారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలీ 800 వందల రూపాయలకు ఇచ్చే విధంగా చట్టం చేయాలని సూచించారు.వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పెరిగి కూలీలకు పని దొరకడం లేదని ఉపాధి హామీ 200 రోజుల పని దినాలు కల్పించాలి,పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి మాట్లాడుతూ ఈనెల 18, 19 తేదీలలో రామన్నపేట మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కూలీల,ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం వ్యవసాయ కార్మిక సంఘం అని తెలిపారు.రెండు రోజులపాటు నిర్వహించే జిల్లా మహాసభలలో జిల్లా వ్యాప్తంగా ఉన్న భూమి,కూలీ,ఉపాధి,సంక్షేమం,వివక్షతలాంటి సమస్యలపై చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని ఈ మహాసభలకు ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి.వెంకట్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు పాల్గొంటున్నారని తెలిపారు.ఈ మహాసభలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి పౌలు పాల్గొని మాట్లాడిన అనంతరం 17 మందితో నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా బొమ్మకంటి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా జూకంటి పౌలు, ఉపాధ్యక్షులుగా కేతావత్ లక్ష్మి,పుట్టల రత్నం,చెక్కిళ్ల ఉపెంద్ర, సహాయ కార్యదర్శిగా సైదాపురం నరసయ్య, ఎలగందుల రాములు,గ్యార అండాలు, ఈరసరపు ఆంజనేయులు మిగతా వారిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ మహాసభలో గ్యార భాస్కర్,కోళ్ల సదానందం, శ్రీనివాస్, చెక్కిళ్ళ అంజమ్మ, గౌరమ్మ, కలమ్మ, లక్ష్మయ్య, ఉప్పలయ్య, సుధాకర్,రత్నం, యాదగిరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో కూడా ఎర్రజెండాను చివరి వరకు నిలపడమే కాసాని లక్ష్మీ కి ఇచ్చే ఘనమైన నివాళి

- సుజాతనగర్ మహిళా ఉద్యమ నేత మాజీ సర్పంచ్ ఎంపీటీసీ కాసాని లక్ష్మి తొమ్మిదో వర్ధంతి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి:ఉబ్బనపల్లి ప్రసాద్ మే:04**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ ఐలయ్య కాలనీ ఏ కాలనీ అమరజీవి కామ్రేడ్ కాసాని లక్ష్మి 9వ వర్ధంతి సభ లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు కున్సోత్ ధర్మసుజాతనగర్ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సభలో ఈ సందర్భంగాసిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించినటువంటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ కున్సోత్ ధర్మ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు మాట్లాడుతూ కాసాని లక్ష్మి 1980 ప్రాంతంలో ఈ ప్రాంతంలో 90 రూపాయల కూలీలను 110 రూపాయలు పెంచాలని జరిగిన పోరాటంలో కాసాని అయిలయ్య జైలుకెళ్లిన ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు కాంగాల బుచ్చయ్య సహకారంతో వ్యవసాయ కూలీల ఉద్యమాన్ని నడిపి కూలిరేట్ల విజయం సాధించి కూలీలను చైతన్యపరిచి కూలి రేట్ల లో కీలక భూమిక పోషించారు 1996లో ఎంపీటీసీ సభ్యురాలుగా సుజాతనగర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారని 2013లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ప్రజలే జోలే లో డబ్బులు వేసి 412 ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించారు ప్రజలే ముందుకు వచ్చి జోలలో డబ్బులు వేసి కామ్రేడ్ కాసాని లక్ష్మిని గెలిపించారు సుజాతనగర్ పంచాయతీ ఉత్తమ పంచాయతీగా అభివృద్ధి చెందడానికి ప్రజలకు చక్కని తాగునీరు అందించాలని కామ్రేడ్ కాసాన లక్ష్మీ ఈ ప్రాంతంలో మహిళలపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా మహిళా ఉద్యమ నేతగా జూలూరుపాడు చంద్రుగొండ ఏనుకూరు కొత్తగూడెం ప్రాంతాల్లో మహిళ సంఘం డివిజన్ కార్యదర్శిగా మహిళా సమస్యలపై ఎనలేని పోరాటం చేశారని సర్పంచ్ గా ఉన్నప్పుడు కూడా నిరాడంబర జీవితాన్ని గడిపి సుజాతనగర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు 40 సంవత్సరాల పాటు కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన జీవితాన్ని ధారపోసిన వ్యక్తి గా ఆమె జీవించారు ఆమె ఆశయాలను కొనసాగించడమే ఆమెకిచ్చే ఘనమైన నివాళి అని ఆమె సేవలను కొనియాడారుఈకార్యక్రమంలో కామ్రేడ్ కాసాని లక్ష్మి కూతురు కాసాని జ్యోతి అలాగే పార్టీ సభ్యులు కాట్రాల తిరుపతిరావు గండమాల భాస్కర్ వీర్ల సత్యం బాలు వెంకటేశ్వర్లు వీర్ల మల్లేష్ గూని నాగచందర్ కేసుపాక శ్రీనివాస్ సట్టు నర్సింహరావు కొమరె రెడ్డి చింతల శ్రీనివాసరావు కోరుబోయిన నాగేశ్వరావు చింతలపూడి సాయి కూమార్ చింతలపూడి కృష్ణ సట్టు తిరుపాలు చేతుల సుందర్ నాగ కృష్ణ సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ఆనందోత్సాహాల మధ్య అంగరంగ వైభవంగా హిందూ సమ్మేళనం.

**జన సముద్రం న్యూస్ మే 4 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**





ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనాలలో భాగంగా ఆదివారం దివ్య క్షేత్రం భద్రాద్రిలో హిందూ సంఘాలు అంగరంగ వైభవంగా ఆనందోత్సాహాల మధ్య హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అనఘానంద స్వామి వారు పాల్గొని ముఖ్య ఉపన్యాసం చేశారు. హిందూ సమాజం ఐక్యంగా ఉండాలని సాంస్కృతిక కార్యక్రమాలు సామూహికంగా నిర్వహిస్తూ ఆ ప్రదేశాలలో మన సాంప్రదాయాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించాలని, శ్రీమద్రామాయణం, మహాభారతం, భాగవతం, భగవద్గీత మొదలగు దివ్య గ్రంథాలను హిందువులు తమ గృహాలలో పదిలపరచుకొని, ఆ గ్రంథాలలోని విషయాలను బాల్యం నుండి మన పిల్లలకు తెలియజేస్తూ, యువతరాన్ని మన దేశాన్ని ప్రేమించే భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని స్వామీజీ తెలిపారు.

గతంలో మన దేవాలయాల లో అష్టాదశ పురాణాలు, మరియుమన దేశ త్యాగధనులైన జగద్గురు ఆదిశంకరాచార్య, స్వామి వివేకానంద, రామానుజ ఆచార్య, భగత్ సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి, అల్లూరి సీతారామరాజు, వీర సావర్కర్ మొదలగు వారి చరిత్రలను భారత ప్రజలకు వివిధ రూపాలలో తెలియజేసే వారని, అలాగే మన సాంస్కృతి సాంప్రదాయాలను ఏ విధంగా కొనసాగించాలో దేవాలయాలకు వచ్చిన భక్తులకు తెలియజేసే వారని ఈ విధంగా మన దేశనాగరికత కు విస్తృత ప్రచారం జరిగి మన చరిత్ర నేటి తరాలకు కూడా అందుబాటులో ఉండేదని తద్వారా నేటి యువతరం తమ స్వకార్యంతో పాటు, దేశ సేవలోకూడా పాల్గొని వారని స్వామీజీ తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్ఎస్ఎస్ ప్రచారక్ వెంకటేష్ ప్రసంగిస్తూ వంద సంవత్సరాల క్రితం ప్రారంభించబడిన ఆర్ఎస్ఎస్ విదేశీ మత సంస్థల, కుహనా లౌకిక వాదుల దుశ్చర్యల ద్వారా, మన భారతావనికి ముప్పు రాకుండా ఆర్ఎస్ఎస్ అడ్డుకుం టో0దని, బంగ్లాదేశ్ మొదలగు దేశాలలో హిందువులను చిత్రహింసలకు గురిచేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని, అలాగే రోహింగ్యాలు మొదలగు వారు లక్షలాదిమంది భారతదేశంలో ప్రవేశించి, కుహనా లౌకిక వాదుల ప్రోత్సాహంద్వారా ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు సంపాదించుకుని మనదేశంలో మకాం వేసి అల్లర్లు, అలజడులు సృష్టిస్తూ మన దేశ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, ఈ సమయంలో హిందూ సమాజం ఐక్యంగా ఉండి విదేశీ కుట్రలను తిప్పి కొట్టాలని ఇందుకోసమే దేశవ్యాప్తంగా హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు ఆర్ఎస్ఎస్ ప్రచారక్ వెంకటేష్ తెలిపారు.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఐటిసి బిపిఎల్ కాంట్రాక్టర్ పాకాల. దుర్గాప్రసాద్ ప్రసంగిస్తూ శ్రీరాముడు నడయాడినదివ్య క్షేత్రం భద్రాద్రిలో హిందూ సమ్మేళనం నిర్వహించడం మహాభాగ్యమని, హిందువులందరూ ఐక్యంగా ఉండి దేశ సేవలు పాల్గొనాలని కోరారు. శివ నాగరాజు స్వామి, కృష్ణ చైతన్య, సూర్య కుమారి మొదలగువారు హిందూ ఐక్యత, వారి సాంప్రదాయాలు, దేశ సేవ, మొదలగు విషయాలు తెలియజేస్తూ హిందూ సమ్మేళనంలో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు

# ప్రపంచ నవ్వుల దినోత్సవంలో డాక్టర్ తోకల రమేష్‌కు ఘన సత్కారం.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అశ్వాపురం మే 4:**



సినీ హాస్య నటుడు బాబు మోహన్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న డాక్టర్ రమేష్ తోకల...



అశ్వాపురం: నవ్వుల ద్వారా సమాజంలో ఆనందాన్ని పంచే ఉద్దేశంతో భాషా సాంస్కృతిక శాఖ – తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో మొగిలి ఎంటర్టైన్మెంట్స్ వారు సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచ నవ్వుల దినోత్సవం-2026 వేడుకలు ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. తోకల రమేష్ డాక్టరేట్ పొందిన సందర్భంగా ఆయన సేవలను గుర్తించి, "ఆనందోబ్రహ్మ పురస్కారం- 2026 " అందజేసి డాక్టర్ తోకల రమేష్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సినీ నటులు, నవ్వుల రారాజు, మాజీ మంత్రి బాబు మోహన్ మరియు తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ స్వయంగా డాక్టర్ రమేష్ కి పురస్కారం అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ వేడుకలో యిమ్మడి సిల్వర్ గ్రూప్ చైర్మన్ యిమ్మడి రమేష్ , ప్రముఖ కవి హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు డాక్టర్ యాకూబ్ ,ప్రముఖ మిమిక్రీ కళాకారులు, దర్శకులు కళారత్న మల్లం రమేష్ , కన్వీనర్ మొగిలి గుణకర్ ,పలువురు ప్రముఖులు, సాంస్కృతిక కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అంతా నవ్వులతో, హాస్యంతో నిండిపోయి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రసంగాలలో నవ్వు మనసుకు ఔషధమని, జీవితం లో ఒత్తిడిని తగ్గించే శక్తి కలిగినదని వక్తలు పేర్కొన్నారు.సామాజిక సేవలో విశేష కృషి చేస్తున్న డాక్టర్ తోకల రమేష్, ప్రజల్లో ఆనందాన్ని పంచడంలో తనదైన గుర్తింపును సాధించారు. ఆయనకు లభించిన ఈ గౌరవం సమాజానికి ఆయన అందించిన సేవలకు ప్రతీకగా నిలిచింది.ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, తాను పొందిన గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజానికి సేవ చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.

# గురుకుల పాఠశాలలో మెరిసిన ఏజెన్సీ ఆణిముత్యం.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మే 4.**



ప్రతిభ చాటిన అమూల్యకు ఉపాధ్యాయుల సన్మానం.గత కొద్ది రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో 544 మార్కులు సాధించిన పాల్వంచ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని అమూల్యకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.పదవతరగతి ఫలితాల్లో టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ (జి )సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు )లో పదవ తరగతి చదివిన గుమాసు అమూల్యని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మైథిలి మాట్లాడుతూ అమూల్య కృషి, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని, ఆమె సాధించిన విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతో దోహద పడిందని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు మాట్లాడుతూ అమూల్య ఎప్పటికప్పుడు చదువుపై దృష్టి సారించి క్రమశిక్షణతో ముందుకు సాగిందని, ఏకాగ్రత, నిరంతర సాధన, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో సాధ్యమైందని, ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మైథిలి,ఉపాధ్యాయులు, శోభ , కవిత , మేరీ , మంగ ,ప్రీతి, పాఠశాల సిబ్బంది, తోటి విద్యార్థులు పాల్గొని అమూల్యను అభినందించారు. ఆమెకు శాలువా కప్పి, స్మారక చిహ్నం అందజేసి సన్మానించారు.

# నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం.






**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, మే 4.**

గ్రామాల అభివృద్ధికి రవాణా సౌకర్యం అతి ముఖ్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో బయ్యారం, పాతరెడ్డిపాలెం, వెంకట్రావుపేట, చింతల బయ్యారం, జగ్గారం గ్రామాల ప్రజల రవాణా సౌకర్యార్థం నూతన బస్సు సర్వీసును పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రవాణా సౌకర్యాలు కీలకమని, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళలు సులభంగా ప్రయాణించేందుకు ఈ బస్సు సర్వీసు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం శ్యాంసుందర్ , ఆర్టీసీ సిబ్బంది, మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు అమ్మిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగంగా కొనుగోలు చేయాలి

- మిల్లులకు తరలించే ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలి
- రైతుల ప్రయోజనాలే తమకు అత్యంత ముఖ్యం
- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి:**



భూధాన్ పోచంపల్లి మండల ఎంపీడీఓ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు అంశంపై మండలంలోని రైస్ మిల్లర్లు,రైతులు,అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు అమ్మిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగంగా కొనుగోలు చేసి,మిల్లులకు తరలించే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను,రైస్ మిల్లర్లను ఆదేశించారు.రైతులకు ఎటువంటి ఆలస్యం జరగకుండా 48 గంటల్లోనే చెల్లింపులు వారి ఖాతాల్లో జమ కావాలని స్పష్టం చేశారు.ధాన్యం సేకరణలో ఎక్కడైనా సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించి పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకత పాటిస్తూ,రైతులకు న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని,రైతుల ప్రయోజనాలే తమకు అత్యంత ముఖ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సమావేశంలో రైస్ మిల్లర్లు ,రైతులు,సంబంధిత అధికారులు, పోచంపల్లి పట్టణ, మండల ,గ్రామాల ప్రజాప్రతి నిధులు, నాయకులు పాల్గొన్నారు.

# నూతన జోనల్ కమిషనర్ మాయాంక్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బండి రమేష్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 5**




కూకట్పల్లి నూతన జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ ను ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు .పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి సింగ్ ను రమేష్ అభినందనలు తెలియజేశారు .మయాంక్ నేతృత్వంలో కూకట్పల్లి జోన్ సమస్యల పరిష్కారంలో ముందుంటు ఒదన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా రమేష్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, తూము వేణు ,గాలి బాలాజీ, కొప్పిశెట్టి దినేష్ ,తూము సంతోష్ , లక్ష్మయ్య, నారాయణ ,రంగమోహన్ సాయితులసి ,తదితరులు పాల్గొన్నారు

# సంతులాల్ పోడ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఏటి దగ్గర చెక్ డ్యాం స్థల పరిశీలన చేస్తున్న పాలకవర్గం

- పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ చాగర్లమూడి భాస్కరరావు
- గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న గ్రామ సర్పంచ్ గుగులోత్ మణి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 4**



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సంత్రాలపాడు తండా లోసమస్యలు తలెత్తినప్పుడు దానికి తక్షణమే నిర్ణయం తీసుకొని పరిష్కరించే దిశవైపు వెళ్లడమే లక్ష్యం అంటూ సర్పంచ్ గుగులోత్ మణిగ్రామంలో వచ్చిన ప్రతి సమస్యను నా బుజస్కంధాలపై వేసుకొని ఆ గ్రామాన్ని అభివృద్ధి పందెంలో నడిపే బాధ్యత వహిస్తున్న సర్పంచ్ గుగులోత్ మణి మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సంతులాల్ పోడ్ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఏటి దగ్గరకు డిఈ నీ పిలిపించి స్థల పరిశీలన ఇక్కడ చెక్ డ్యాం ను నిర్మించినట్లయితే ఆ పరిధిలో ఉన్న రైతుల సమస్యల కు వారికి వ్యవసాయానికి సంబంధించిన నీళ్ల సౌకర్యం ఇబ్బంది లేకుండా ఉండడం అనే ఉద్దేశంతో ఈ చెక్ డ్యాములో నిర్మించాలన్న దృఢ సంకల్పంతో ముందుకు కొనసాగడం జరుగింది ఈ కార్యక్రమంలో పాలకవర్గం మరియు ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 4, 2026:**



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం గంగారం గ్రామపంచాయతీ సర్పంచ్ జాడి రాజ్ కుమార్ గ్రామంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు వినియోగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన బల్మూరి పద్మ తనకు చెన్నూరు మున్సిపాలిటీలోని గేర్ర కాలనీలో ఇల్లు ఉందని, ఈ ఇంటిని ఇతరుల పేరిట నమోదు చేసి అక్రమానికి పాల్పడుతున్నారని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం రామ్ నగర్ కు చెందిన అంజయ్య తన కుమారుడికి పుట్టుకతో మూగ, చెవుడు ఉన్నాయని, యు డి ఐ డి కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. దండేపల్లి మండల కేంద్రానికి చెందిన లక్ష్మణ్ తమ గ్రామంలో మిషన్ భగీరథ నీరు రావడం లేదని, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా లేదని తెలుపుతూ సమస్యను పరిష్కరించాలని దరఖాస్తు అందజేశారు. దండేపల్లి మండలం వెల్గనూర్ గ్రామానికి చెందిన గడి కొప్పుల పద్మ తనకు గ్రామ శివారులో గల భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ఈ విషయమై తగు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.. చెన్నూరు పట్టణం శ్రీనగర్ కాలనీకి చెందిన అఫ్రోజ్ నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అంతకుముందు బెల్లంపల్లి డివిజన్ పరిధిలో బెల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో నోడల్ అధికారిగా రాజస్వ మండల అధికారిని నియమించి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు స్వీకరించిన 30 రోజులలోగా పరిష్కరించాలని, లేని పక్షంలో తిరస్కరణ, అందుకు గల కారణాలతో దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల సంబంధిత వివరాలను పోర్టల్ లో నమోదు చేసి అర్జీదారులకు రసీదు అందించాలని, దరఖాస్తుదారులు ప్రజావాణి పోర్టల్ లో తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి వచ్చే ప్రజలకు త్రాగునీరు, కుర్చీలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, 5000 రూపాయల జరిమానా.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 4**



మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితుడికి ప్రధాన జిల్లా మరియు సెషన్స్ కోర్టు జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధించింది.కేసు వివరాల ప్రకారం, 2025 సంవత్సరంలో మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో బీఎన్ఎస్ సెక్షన్ 103 కింద క్రైమ్ నెం. 304/2025గా కేసు నమోదు చేయబడింది. అనంతరం ఈ కేసు ఎస్‌సి నెం. 136/2025గా కోర్టులో విచారణకు వచ్చింది. ఈ కేసులో ఫిర్యాదుదారు వనగల్ల గుట్టయ్య (43), తండ్రి ఇదయ్య, వృత్తి టిఫిన్ సెంటర్, నివాసం నర్సింహులగూడెం గ్రామం, నెల్లికుదురు మండలం. నిందితుడు సంపత్ శ్రీను (40), తండ్రి వీరస్వామి, వృత్తి మేస్త్రీ పని, మహబూబాబాద్.ఈ కేసును మహబూబాబాద్ ప్రధాన జిల్లా మరియు సెషన్స్ కోర్టులో న్యాయమూర్తి ఎండీ అబ్దుల్ రఫీ విచారించి నిందితుడిని దోషిగా నిర్ధారించారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 235(2) ప్రకారం నిందితుడికి జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.కేసు విచారణలో ప్రత్యేక ప్రజా అభియోగాధికారి కొంపల్లి వెంకటయ్య వాదనలు వినిపించారు. కోర్టు లైజన్ అధికారిగా ఎన్. జీనత్ (ఎస్ఐ, డీసీఆర్బీ) వ్యవహరించారు.దర్యాప్తు అధికారులుగా టి. ప్రశాంత్ బాబు (ఎస్ఐ, మహబూబాబాద్ టౌన్) కేసును ప్రారంభించి, అనంతరం పి. సర్వయ్య (సీఐ, మహబూబాబాద్ రూరల్) మరియు జి. మహేందర్ రెడ్డి (ఇన్‌స్పెక్టర్, మహబూబాబాద్ టౌన్) దర్యాప్తు కొనసాగించి సాక్ష్యాధారాలను సమగ్రంగా సేకరించి కోర్టుకు సమర్పించారు. కేసు పర్యవేక్షణను ఎన్. తిరుపతి (డీఎస్పీ, మహబూబాబాద్) మరియు జి. మహేందర్ రెడ్డి నిర్వహించారు.కేసు డాక్యుమెంటేషన్ బాధ్యతలను బుక్యా రవీందర్ (పిసి-537, సీడీఓ) నిర్వహించారు.సాక్ష్యాధారాల బలం, పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తు, ప్రాసిక్యూషన్ సమర్థవంతమైన వాదనలు కారణంగా నిందితుడికి శిక్ష పడినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు నేరాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేసి, సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు సహకరించాలని కోరారు.

# యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి,

**•రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 4, 2026:**





2025-26 యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమల శాఖామంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడా యువజన సేవల శాఖామంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తి, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మాట్లాడుతూ రాష్ట్రంలో అకాల వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాలలో రక్షణ చర్యలు తీసుకోవాలని, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. రైతులు తమ ధాన్యం కుప్పలను ఎత్తు ప్రదేశాలలో ఉండేలా చూడడంతో పాటు గాలి తీవ్రతకు టార్పాలిన్ కవర్లు ఎగిరిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, తేమ, ప్యాడి క్లీనర్ యంత్రాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. వాతావరణ శాఖ అధికారులు వర్ష సూచనలు ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేసి అప్రమత్తమయ్యేలా కృషి చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించాలని, ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియలలో జాప్యం జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ధాన్యం తరలింపులో హమాలీలు, వాహనాల కొరత లేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని, గ్రామస్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు తను పరిధిలోని ప్రతి కొనుగోలు కేంద్రాన్ని పర్యవేక్షించాలని, మే మాసాంతానికి కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి ప్రభుత్వ నిర్ణీత మద్దతు ధరతో నిబంధనల ప్రకారం దాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన త్రాగునీరు, నీడ, తేమ, ప్యాడి క్లీనర్ యంత్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి అవసరం మేరకు టార్పాలిన్ కవర్లు, గోనె సంచులు అందించడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి మిల్లులకు తరలించాలి,





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 4, 2026:**

ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి త్వరగా మిల్లులకు తరలించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని మందమర్రి మండలం సారంగపల్లి, బొక్కలగుట్ట ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతు సంక్షేమంలో ఒక భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిచిన ధాన్యాన్ని ఆరబెట్టి కేటాయించిన మిల్లులకు త్వరగా తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి:

**•డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ**

**•జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 4**



మహబూబాబాద్ జిల్లా.

ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారులు అందించిన అర్జీలను సత్వరమే వేగంగా పరిష్కరించాలని,రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్ తెలిపారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామానికి చెందిన ఎం యాకమ్మ తనకు గ్రామం లో ఉన్న వ్యవసాయ పట్టా భూమి నుండి గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో కొద్ది భాగం పోయిందని, అందుకుగాను నష్టపరిహారం ఇప్పించగలరని కోరారు.

మహబూబాబాద్ పట్టణంలోని సిద్ధార్థ మెస్ యజమాని నాగేంద్రబాబు తాము ఎం.ఎల్.సి ఎన్నికల నేపథ్యంలో బోజనాలను, ముఖ్యమంత్రి వర్యుల పర్యటనకు భోజనాలు సప్లై చేసిన ఖర్చులు ఇప్పించాలని కోరారు.

కురవి మండలం అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన కందయ్య తనకు ముగ్గురు కుమారులని తనకున్న భూమిని ముగ్గురు కుమారులకు పట్టా చేసి ఇచ్చానని, ఇప్పుడు తన యోగక్షేమాలు కుమారులు పట్టించుకోవడంలేదని తన ఆరోగ్యం సహకరించడం లేదని తనకు న్యాయం చేయాలని కోరారు.

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 110 దరఖాస్తులు వచ్చాయి

ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని,నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గూడెంల్లో అక్రమ రవాణా, బాల్య వివాహాలపై న్యాయ అవగాహన సదస్సు: జిల్లా న్యాయ సేవ అధికార

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే 4**




మహబూబాబాద్ జిల్లా లో

గిరిజన ప్రాంతాల్లోని ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని జరుగుతున్న మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులు మరియు బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపడమే జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ లక్ష్యం అని సీనియర్ న్యాయవాది వై చెన్న మల్లా రెడ్డి ఉద్ఘాటించారు. సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రేగుల గూడెం గ్రామంలో నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ ఉద్యోగాల పేరుతోనో, ఇతరత్ర ఆశలు చూపి మహిళలను, పిల్లలను పట్టణాలకు తరలించే అక్రమ రవాణాదారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా వేధింపులు ఎదురైతే భయపడకుండా పోలీసులకు లేదా న్యాయ సేవా సంస్థకు సమాచారం అందించాలని కోరారు.అనంతరం అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ వి. రాజ్ కృష్ణ మాట్లాడుతూ ?చిన్న వయసులోనే ఆడపిల్లలకు వివాహాలు చేయడం వల్ల వారి ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, వారి భవిష్యత్తు అంధకారమవుతుందని హెచ్చరించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, దీనికి సహకరించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. గిరిజన ప్రజలకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ తరపున ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామంలోని ఉపాధ్యాయురాలు కరుణశ్రీ మరియు గిరిజనులు పాల్గొన్నారు.

# వైశాఖ శుద్ధ విదియ ఆదివారం అంగరంగ వైభవంగా గోదావరి హారతి.

**జన సముద్రం న్యూస్ మే 4 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**





భద్రాచలం ప్రజలు మరియు భక్తుల ఆదరాభిమానాలతో గోదావరి మాత నదిహారతి పురోహితుల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా జరిగిందని రామ వజ్జల రవికుమార్ అన్నారు. ఆదివారం నాడు పరాభవ నామ సంవత్సరం వైశాఖ మాసం శుక్లపక్షం విదియనాడు శ్రీ సీతారామచంద్రస్వామి దివ్య క్షేత్రం భద్రాచలంలో గోదావరి స్నాన ఘట్టాల వద్ద ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ సమీపములో జరిగిన నదీహారతి కార్యక్రమములో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కొలువై ఉన్న ప్రదేశంలోని గోదావరి తీరంలో వైశాఖమాసం శుక్లపక్షం విదియ సందర్భంగా సాయంత్రం 6:30 గంటలకు జైశ్రీరామయ నమః అని శ్రీరామ స్మరణతో, శ్రీ గోదావరియై నమః గోదావరి నదికి భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో గోదావరి హారతి నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, దేశ విదేశాల నుండి వచ్చే భక్తులు నదిహారతి కార్యక్రమంలో పాల్గొని పునీతులు అవుతున్నారని అన్నారు. అనంతరం పురోహితులు గోదావరి హారతి విశేషాలను ముందుగా వినిపించి, గణపతి పూజ, జైశ్రీరామ్ అలంకారంలో 108 ప్రమిదలతో దీపోత్సవం భక్తులనే స్రుశింప చేసి పూజా ద్రవ్యాలతో గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేశారని, పురోహితులు శ్రీరామ అష్టోత్తరం పటిస్తుండగా ఓం శ్రీ రామాయ నమః అంటూ108 సార్లు భక్తులచే శ్రీరామ నామ భజన అనంతరం ముందుగా సీతారామచంద్రస్వామి వారికి12 సార్లు హారతి ఇచ్చిన ఆనంతరం గోదావరి నదికి 21 సార్లు హారతిఇవ్వడం జరిగిందని, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహాత్కార్యంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, రామాను గ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందాలని ఆయన అన్నారు.. అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి, రామాచార్యులు, తేజ ఆధ్వర్యంలో పులిహోర ప్రసాదం, నైవేద్యం, నిర్వహించి భక్తులకు పంపిణీ చేయడం జరిగిందని, నదిహారతి కార్యక్రమానికి పూజా సామాగ్రి శ్రీ రాఘవేంద్ర బట్టల షాప్ భద్రాచలం వారు అందించారని ఆయన అన్నారు.ఎండ్ అంతకుముందు బూర్గంపాడు మండలం సారపాక శ్రీ చైతన్య పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విహారిక క్లాసికల్ డాన్స్ ను ప్రేక్షకులు వీక్షించి ఆనందించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు పవన్ కుమార్ శర్మ, కారంబరీ కృష్ణ శర్మ, రామాచార్యులు, ఫణి కుమార్ శర్మ, సత్య ప్రసాద్ శర్మ, తేజ శర్మ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణ బాధితులు ఆందోళన చెందవద్దు,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 4, 2026: మంచిర్యాల**



జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా ప్రజల సౌకర్యార్థం చేపట్టిన రహదారి విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులు ఆందోళన చెందవద్దని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనల ప్రకారం 55 అడుగుల విస్తీర్ణంతో రహదారి నిర్మాణం చేపట్టడం జరిగిందని, నష్టపోయిన ఇండ్ల యజమానులు ఆందోళన చెందొద్దని తెలిపారు. నష్టపోయిన దుకాణ బాధితులకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిర్మించే కమర్షియల్ కాంప్లెక్స్ లో మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇతర ప్రాంతాలలో దుకాణాలు ఏర్పాటు చేసుకునేవారు మున్సిపల్ కార్యాలయం నుండి అందిన నోటీసులో పొందుపరచబడిన ధ్రువపత్రాలను సమర్పించినట్లయితే టి.డి.ఆర్.లో రాష్ట్రం లో ఎక్కడైన వెసులుబాటు కల్పించడం జరుగుతుందని తెలిపారు. దశల వారీగా రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, రహదారి విస్తరణ ద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు తొలుగుతాయని, అత్యవసర సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. సంబంధిత అధికారులు ప్రజలకు ముందస్తు సమాచారం అందిస్తూ పారదర్శకంగా పనులు చేపట్టాలని, రహదారి విస్తరణలో ప్రజలు, వ్యాపారస్తులు అధికారులకు సహకరించాలని తెలిపారు.

# కొనుగోళ్లు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలి,

- మెగా రైతు మేళాను జిల్లా రైతులు వినియోగించుకోవాలి,
- అధిక లాభాలు కలిగిన వాణిజ్య పంటల వైపు రైతులు మొగ్గు చూపే విధంగా అవగాహన కల్పించాలి,

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే 4**



మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, లతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్, కురవి మండలంలో విస్తృతంగా పర్యటించారు, కురవి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి విన్నపడ్డ వర్షానికి జరిగిన నష్టాన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడవద్దు అని అన్ని రకాల ఆదుకుంటామని విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, అన్నారు, జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్నటువంటి ధాన్యాన్ని వెంటనే నిబంధన ప్రకారం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్స్, అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, రానున్న రోజుల్లో వర్షాలు పడే సూచన ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు,అనంతరం మండల కేంద్రంలో వరంగల్ జిల్లా సహకార బ్యాంక్ లిమిటెడ్ నూతన బ్రాంచ్ ని ప్రారంభించారు రైతులకు వేగవంతమైన మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు,ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ మండలం చిలుక్కోడ రైతు వేదికలో ఏర్పాటుచేసిన రైతు వారోత్సవాలలో కలెక్టర్ పాల్గొన్నారు, నుండి మే 9 వరకు వారం రోజులు రైతు వారోత్సవాలు జరుగుతాయని అందులో భాగంగానే రైతులకు సేంద్రియ ఎరువులు, నేచురల్ వ్యవసాయం వైపు ముగ్గు చూపే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న కూరగాయలు, పండ్లు, పామ్ ఆయిల్ తదితర అంతర్ పంటల పై రైతులకు అవగాహన కల్పించి అవి వేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మే 5, 6,7 మూడు రోజులు మెగా రైతు నేల నిర్వహించడం జరుగుతుందని, అందులో 150 స్టాల్స్ ను ఏర్పాటు చేసి రైతుల సౌకర్యార్థం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆ మూడు రోజులు జిల్లా నుండి ప్రతిరోజు ఉదయం 6 నుండి 7 మధ్యలో ( 13) బస్సుల ద్వారా రైతులను తరలించడం జరుగుతుందని కావున జిల్లాలోని రైతులు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు, రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు,రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నానో యూరియా, వాడకం, పామ్ ఆయిల్, డ్రోన్ టెక్నాలజీ, తదితర స్టాల్స్ ను పరిశీలించారు,ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారిని సరిత, శాస్త్రవేత్తలు ప్రశాంత్, సుధాకర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, తహసిల్దార్ విజయ, ఎంపీడీవో వీరబాబు, సంబంధిత గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు,

# శ్రీ కట్ట మైసమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



**జనసముద్రం న్యూస్ / మేడ్చల్ నియోజకవర్గ ప్రతినిధి:** శామీర్ పేట్ డివిజన్ శామీర్ పేట్ లో కొలువైయున్న శ్రీ కట్ట మైసమ్మ తల్లి జాతర మహోత్సవ కార్యక్రమం ఆలయ కమిటీ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి అభిషేక పూజలు..

- కోహెడ రామాలయంలో వెల్లివిరిసిన ఆధ్యాత్మికథ
- గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

**జనసముద్రం న్యూస్ కోహెడ మే 4 (కోహెడ ప్రసాదరావు)**





సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ రాజరాజేశ్వర మరియు శ్రీ సీతారామచంద్రస్వామి వారల దేవస్థానం పరిహార క్షేత్రం లో సోమవారం గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గవ్వ వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ మహా స్వామికి విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. పురోహితులు డాక్టర్ కోహెడ ప్రసాద రావు వైదిక పూజలు నిర్వహించారు. గవ్వ వంశీధర్ రెడ్డి – రజిత దంపతులు శ్రీ హనుమాన్ మహాస్వామికి పంచామృత అభిషేకం, మన్యు సూక్త అభిషేకం, షోడష ఉపచార పూజలు, గణపతి పూజ, మంటపారధన, అవధారాలు మంత్ర పుష్పం, మంగళ హారతులు విశేష పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామికి ప్రీతికరమైన వైశాఖమాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ,హనుమాన్ దీక్షాపరులకు భిక్షా కార్యక్రమాన్ని అందజేయడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గవ్వ వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ, హనుమాన్ మాల, ఆంజనేయ స్వామి మాలదారణ, హిందూ సంస్కృతిలో బాగమని ప్రేమ , శాంతి, తోటివారికి సేవచేయాలనే సంకల్పం పెరుగుతుందని ఇలాంటి కార్యక్రమాల వల్ల హిందువుల ఐక్యత పెరుగుతుంది అన్నారు, అలాగే ప్రజలందరూ ఆ ఆంజనేయ స్వామి ఆశీర్వాదముతో సుభిక్షంగా ఉండాలి, ప్రజలందరూ పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలనే సంకల్పంతో ఈ పూజలు నిర్వహించామని భవిష్యత్తులో గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా విద్య, వైద్యం ఆధ్యాత్మిక రంగాలలో విస్తృతంగా సేవలందిస్తామని తెలిపారు. మేము ఆహ్వానించగానే వందలాదిమంది హనుమాన్ మాలదారులు మరియు ప్రజలు హాజరై కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో గవ్వ కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గవ్వ కిషన్ రెడ్డి,వలుస సుభాష్, వేముల వీర స్వామి, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నక్క పరమేశ్వర రెడ్డి,హరి రవీందర్, గవ్వ వంశీధర్ రెడ్డి యువసేన అధ్యక్షుడు మహమ్మద్ ఒవైజ్,ఆరే జగదీశ్,వేల్పుల శంకర్,యువసేన సభ్యులు గుగ్గిళ్ల కార్తీక్,భీమ్రెడ్డి జీవన్ రెడ్డి,గడిపే సుజిత్,కొనవేణి బాలకిషన్, బుర్ర రమేష్,మాజీ ప్రజా ప్రతినిధులు,హనుమాన్ మాలా దారాలు, పలు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన జనగణన శిక్షణా తరగతులు

## జనగణనకు ఉపాధ్యాయులే ప్రధాన వెన్నెముక



గుర్తింపు కార్డు లు అందజేస్తున్న జిల్లా అధికారి



జనగణన శిక్షణ లో ఉపాధ్యాయులు

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 4 మే** దేశవ్యాప్తంగా మే 11 నుండి జూన్ 9 వరకు జనగణన నిర్వహిస్తున్న తరుణంలో ఉపాధ్యాయులకు జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఏర్పాటుచేసిన శిక్షణా తరగతులు ఎట్టకేలకు సోమవారం తో ముగిశాయి. విడుతల వారీగా శిక్షణా తరగతులు జమ్మికుంట మున్సిపల్ శాఖ కమీషనర్ తగువిధంగా ఏర్పాట్లు చేశారు. ముగింపు రోజున జిల్లా డిప్యూటీ గణాంక అధికారి కిషన్ రావు సందర్శించడం జరిగింది. జనగణనకు జమ్మికుంట రూరల్, అర్బన్ ప్రాంతాల్లోని ప్రజలు సహకరించాలని సూచించారు. జనగణన లో 34 ప్రశ్నలతో కూడిన అంశాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలని తగువిధంగా అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తదనంతరం ఎన్యుమరేటర్లకు, సూపర్ వైజర్ లకు జనగణన ఐడి కార్డ్స్, జనగణన నియామక ఉత్తర్వులు అందజేశారు.లెర్నింగ్ బై డూయింగ్ (చేయడం ద్వారా అభ్యసనం) క్షేత్రస్థాయిలోకి వెళ్లితేనే జనగణన పై ఉన్న అపోహలు తొలగిపోతాయని ప్రభుత్వ ఉపాధ్యాయుడు (ఎన్యుమరేటర్) రాం. రాజయ్య తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు ఆర్. పి.లుగా టి.తిరుపతి, కె. భాస్కర్ రెడ్డి లు వ్యవహరించారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించిన శ్రీ రామకృష్ణ విద్యాలయం విద్యార్థులు

- ఉపాధ్యాయుల సహకారం ఉంటే విద్యార్థులు ఏ స్థాయిలో అయినా చేరుకోగలరు
- ప్రధానోపాధ్యాయులు గుండోజు దేవేందర్

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే 4**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక కిరాణా వర్తక సంఘం భవనం నందు 20 సంవత్సరముల తర్వాత శ్రీ రామకృష్ణ విద్యాలయం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకొని, గతాన్ని గుర్తు తెచ్చుకుంటూ, బాల్యాన్ని నెమ్మరు వేసుకున్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో పరిచయ కార్యక్రమాలు అనంతరం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు విద్యార్థులు సన్మానించి, చిన్న జ్ఞాపకార్థంగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండుజు దేవేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి మమ్మల్ని గుర్తు ఉంచుకొని ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉంది. అలాగే మీరు చిన్ననాటి నుంచి మంచిగా చదివి ఈ స్థాయిలో ఉన్నారు అంటే మన పాఠశాల కృషి అని, ఉపాధ్యాయుల సహకారం ఉంటే విద్యార్థులు ఏ స్థాయిలో అయినా చేరుకోగలరు అని మీరు నిరూపించారు. మిమ్మల్ని చూస్తుంటే మాకు మీరు బాల్యంలో చేసిన అల్లరి పనులు గుర్తుకొస్తున్నాయి అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ పూర్వ సమ్మేలానికి ముందుండి నడిపిన గుగులోతు రాజశేఖర్, వల్లాల ప్రశాంత్, స్రవంతి, అభినవ్ ని తోటి విద్యార్థులు ఈ కార్యక్రమం విజయవంతం చేసిన సందర్భంగా ఘనంగా శాలువాతో సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండోజు దేవేందర్, ఉపాధ్యాయులు కృష్ణమాచారి, శేఖర్, లక్ష్మణ్, కమల, సంధ్యారాణి, విధులత, గుండోజు సురేందర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం: ఎమ్మెల్యే



ఇరిగేషన్ శాఖ అధికారులతో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.పరిగి నియోజకవర్గ పరిధిలో సాగుతున్న ఇరిగేషన్ పనులు,చెరువుల అభివృద్ధి,కాలువల మరమ్మతులు,రైతులకు సాగునీటి అందుబాటు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమయానికి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, వర్షాకాలానికి ముందే అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. అలాగే గ్రామాల వారీగా సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని,ఇరిగేషన్ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ రవికుమార్, ఈఈ రేణుక, డీఈఈలు పార్థసారధి, కృష్ణారెడ్డి, ఏ.ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదిక లో ఘనంగా రైతు వార్షికోత్సవాలు



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రోగ్రాం లో భాగంగా చేగుంట మక్క రాజుపేట చెందాయిపేట్ ఇబ్రహీంపూర్ బోనాల క్లస్టర్ పరిధిలోగల రైతు వేదికలలో రైతు వారోత్సవాల భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి చేగుంట రైతు వేదికలో రైతులతో మాట్లాడుతూ నేల ఆరోగ్య సంరక్షణను ఎలా చేసుకోవాలో మట్టి నమూనాలను మన పొలం నుండి ఎలా తీసుకోవాలో వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏవో హరిప్రసాద్, మాట్లాడుతూ మట్టి పరీక్షలను చేసుకోవడం ద్వారా మన నేలలో ఏ పోషకాలు ఎంత మోతాదులో ఉన్నవో తెలుసుకోవచ్చని దానికి అనుగుణంగా ఏ పంటకు ఎంత ఎరువులు వేసుకోవాలని తెలుస్తుంది అని వివరించారు అదేవిధంగా ప్రజాపాలన ప్రగతి నివేదిక లో భాగంగా సేకరించినటువంటి మట్టి నమూనా పరీక్షా ఫలితాలను రైతులకు అందజేయడం జరిగింది. ఇదే కాకుండా సమగ్ర ఎరువుల యజమాన్యం గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా సేంద్రియ వ్యవసాయం చేయడం ద్వారా కలిగే లాభాలను వివరించడం జరిగింది. వచ్చే వానాకాలంలో అనుకూలమైన వరి రకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నానో యూరియా నానో డిఏపి నానో ఎంఓపి గురించి వివరించడం జరిగింది. మరియు వరి విత్తనాల మొలక శాతాన్ని ఎలా చేయాలో చేసి చూపించడం జరిగింది. అదేవిధంగా విత్తన శుద్ధి ఎలా చేయాలో చేసి చూపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ శివ ప్రసాద్ , ఎంపీడీవో చిన్నారెడ్డి, ఏవో హరిప్రసాద్, ఈవో వెంకటేష్, ఉల్లి , తిమ్మాయపల్లి సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ స్టాలిన్ నర్సింలు, లక్ష్మీ, చేగుంట వ్యవసాయ విస్తరణ అధికారి మాధవి,

# నూతన సిఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సై రమేష్

పరిగి నూతన సీఐ గా కొండల్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్ సోమవారం పువ్వుల మొక్కను ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# భూసార పరీక్షలపై అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు

**95న్యూస్ చేగుంట ప్రతినిధి మే 04,చేగుంట**



మెదక్ జిల్లా చేగుంట మండలం దుబ్బాక నియోజకవర్గం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రోగ్రాం లో భాగంగా చేగుంట మక్క రాజుపేట చెందాయిపేట్ ఇబ్రహీంపూర్ బోనాల క్లస్టర్ పరిధిలోగల రైతు వేదికలలో రైతు వారోత్సవాల భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా చందాయిపేట్ క్లస్టర్ వ్యవసాయ అధికారి భువనేశ్వరి రైతు వేదికలో రైతులతో మాట్లాడుతూ నేల ఆరోగ్య సంరక్షణను ఎలా చేసుకోవాలో మట్టి నమూనాలను మన పొలం నుండి ఎలా తీసుకోవాలి,మట్టి పరీక్షలను చేసుకోవడం ద్వారా మన నేలలో ఏ పోషకాలు ఎంత మోతాదులో ఉన్నవో తెలుసుకోవచ్చని దానికి అనుగుణంగా ఏ పంటకు ఎంత ఎరువులు వేసుకోవాలని తెలుస్తుంది అని వివరించారు అదేవిధంగా ప్రజాపాలన ప్రగతి నివేదిక లో భాగంగా సేకరించినటువంటి మట్టి నమూనా పరీక్షా ఫలితాలను రైతులకు అందజేయడం జరిగింది. ఇదే కాకుండా సమగ్ర ఎరువుల యజమాన్యం గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా సేంద్రియ వ్యవసాయం చేయడం ద్వారా కలిగే లాభాలను వివరించడం జరిగింది. వచ్చే వానాకాలంలో అనుకూలమైన వరి రకాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నానో యూరియా నానో డిఏపి నానో ఎంఓపి గురించి వివరించడం జరిగింది. మరియు వరి విత్తనాల మొలక శాతాన్ని ఎలా చేయాలో చేసి చూపించడం జరిగింది. అదేవిధంగా విత్తన శుద్ధి ఎలా చేయాలో చేసి చూపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచులు తాలూకా మహేశ్వరీ సాయిబాబా, కసాన్ పల్లి.సర్పంచ్ బిక్య నాయక్, ఉప సర్పంచ్ పబ్బ నగేష్ గుప్తా, మల్ల రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మొహమ్మద్ ముజామిల్, అన్నం ఆంజనేయులు, రైతులు రామ గౌడ్, అవుబోతు మల్లేష్,సత్తయ్య,రైతులు ఆనందాస్ ఆంజనేయులు, బాసరాజు, సాయిబాబా, శోభన్, రమేష్, అవుబోతు ఎర్ర బాలు హరీష్.

## కిశోర బాలికల సాధికారతకు దిశానిర్దేశం "కిశోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్‌కు శ్రీకారం పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్"




**నెల్లూరు, మే 4, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు జిల్లాలో కిశోర బాలికలు ,బాలురు సమగ్ర అభివృద్ధి మరియు శక్తివంతీకరణ లక్ష్యంగా "కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ 2026" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ హిమాను శుక్ల అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు , స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ వారి కిషోరి వికాసం పోస్టర్‌ను ఆవిష్కరించి, ఈ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. మే 1, 2026 నుండి జూన్ 9, 2026 వరకు ప్రత్యేకంగా రూపొందించిన సమ్మర్ క్యాలెండర్ ప్రకారం ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా అమలు చేయబడుతుంది.

ఈ క్యాంపెయిన్ ద్వారా కిశోర బాలికలకు,బాలురకు జీవన నైపుణ్యాలు, స్వీయ అవగాహన, ఆరోగ్య మేళాలు, అనీమియా నివారణ, లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం , హెచ్ఐవి/ఎయిడ్స్ అవగాహన, చట్టాలపై జ్ఞానం మరియు ( పి ఓ సి ఎస్ ఓ,) పి సి ఎం ఏ ,డివి , ఆర్ టి ఈ), ఆర్థిక నిర్వహణ, శారీరక వ్యాయామం, విద్య మరియు కెరీర్ మార్గదర్శకత్వం వంటి అంశాలపై సమగ్ర శిక్షణ అందించబడుతుంది.అదేవిధంగా సైబర్ భద్రత, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, బాల్య వివాహాల నిరోధం, బాలికల భద్రత వంటి ముఖ్య అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయి.

ఈ కార్యక్రమం అమలులో వివిధ లైన్ డిపార్ట్మెంట్స్, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ, ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ, స్వచ్ఛంద సంస్థలు మరియు లైన్ డిపార్ట్మెంట్స్ సమన్వయంతో పాల్గొంటారు.

కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, కిశోర బాలికల సమగ్ర అభివృద్ధి కోసం ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని, సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో లైన్ డిపార్ట్మెంట్స్ మరియు స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. హేనసూజన్ ,జిల్లా బాలల సంరక్షణ అధికారి శ్రీ బి. సురేష్, పి ఓ ఐటిడిఏ , జాయింట్ కలెక్టర్, ట్రైనింగ్ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్షలలో ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్లో ఉండి ఉత్తమ ఫలితాలు సాధించిన పలువురు విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రశంసాపత్రాలు, మే మటోలు

**నెల్లూరు, మే 4, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**




కలెక్టర్ కార్యాలయాల్లోని తిక్కన ప్రాంగణంలో ప్రశంసా పత్రాలతో పాటు మెమొంటో అందజేసి సత్కరించారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ రెసిడెన్షియల్ హాస్టల్, కావలి నందు ఉంటూ 570 మార్కులు సాధించిన బి వెంకట కిషోర్ మరియు ట్రైబల్ వెల్ఫేర్ అగ్రహారం గొలగమూడి లో ఉంటూ 567 సాధించిన జీ. తేజస్విని మరియు గొలగమూడి ఆశ్రమ హాస్టల్లో ఉంటూ 564 మార్కులు సాధించిన పి వైష్ణవి మరియు 558 మార్కులు సాధించిన ఎస్.కె లోస్మన్ జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థి విద్యార్థులతో మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివడం ద్వారా మంచి అభివృద్ధి సాధ్యమని అదేవిధంగా లక్ష్యాన్ని నిర్దేశించుకుని లక్ష్యసాధనకు అవసరమైన ప్రణాళికలు రూపొందించుకొని తగువిధంగా కృషి చేసినట్లయితే ఉత్తమ ఫలితాలు రాబట్టవచని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ట్రైనీ కలెక్టర్ పవన్ తేజ ,ఐటీడీఏ పిఓ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి



**నెల్లూరు, మే 4, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను సత్వర పరిష్కారానికి ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, ట్రైనీ కలెక్టర్ పవన్ తేజ, జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్, తెలుగు గంగ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వంశీకృష్ణ మరియు కేశవర్ధన్ రెడ్డి, డిపిఓ వసుమతి జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ శేఖర్ తదితరులు ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు.


ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను ఆయా శాఖ అధికారులకు పంపిస్తూ తక్షణమే సమస్యలు పరిష్కరించాల్సిందిగా ఆదేశించినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారంలో పారదర్శకత వహించడంతోపాటు తగిన వివరాలను ఆయా అర్జీ దారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలి అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార విషయంలో ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే సదరు విషయాలను పై అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన వారికి నిలువ నీడను ఉండే విధంగా షామియాలను ,కుర్చీలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక క్యూ లైన్ లను మరియు తాగునీటి వసతిని ఏర్పాటు చేయడం, దివ్యాంగుల వారికి ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

## నేడు అప్పసముద్రం గ్రామంలో పల్లె వీక్షణ

### అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను స్వయంగా పరిశీలించనున్న కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు, మే 4 : జన సముద్రం జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వినూత్నంగా చేపట్టిన "పల్లె వీక్షణ" కార్యక్రమం నేడు (మంగళవారం) ఉదయగిరి మండలం అప్పసముద్రం గ్రామంలో నిర్వహించనున్నారు.

జిల్లా కలెక్టర్ సరికొత్త ఆలోచనతో ప్రారంభించిన ఈ కార్యక్రమం ఇప్పటికే ఆత్మకూరు మండలం బోయిల చిరువెల్ల గ్రామం, సీతారామపురం మండలం మారంరెడ్డిపల్లె, దగదర్తి మండలం అనంతవరం గ్రామాల్లో విజయవంతంగా నిర్వహించారు. నాలుగో విడతగా అప్పసముద్రం గ్రామంలో ఈ పల్లె వీక్షణ కార్యక్రమం కొనసాగనుంది.

ఈ కార్యక్రమంలో భాగంగా అప్పసముద్రం గ్రామంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించనున్నారు.

ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను కలెక్టర్ పరిశీలిస్తారు. స్వచ్ఛ పల్లె కేంద్రం ( ఎస్ డబ్ల్యూ పిసి షెడ్) సందర్శన, అంగన్‌వాడీ కేంద్రం, జల్ జీవన్ మిషన్ కింద ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్ ను పరిశీలిస్తారు. చెత్త సేకరణపై గృహాల వద్ద ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటారు.

సచివాలయంలో ఎస్ఎస్‌సీ విద్యార్థి సన్మానం, రైతులకు పశుగ్రాసం పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. "వన్ విలేజ్ వన్ మంత్ అండ్ ఫోర్ వీక్స్" కార్యక్రమం సమీక్ష నిర్వహిస్తారు.

ఈ పర్యటనలో భాగంగా గ్రామ ప్రజలతో కలెక్టర్ నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, ఫిర్యాదులను స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నారు.

## భారతదేశంలో వచ్చిన పరిశ్రమలలో 25 శాతం ఆంధ్ర ప్రదేశ్ కి మంజూరు

### పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ







**నెల్లూరు, మే 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**


సోమవారం స్థానిక మూడో డివిజన్లోనిదస్తగిరి సాహెబ్ కాలనీ వద్ద 143 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజీ కార్యక్రమానికి ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎప్పటినుంచో ఈ సమస్య ఉందని లేఅవుట్ ప్రకారం 30 ,40 అడుగులు ఉండవలసిన రోడ్డు ఆక్రమణ వల్ల కుదించుకుపోయి 12 ,13 అడుగులకు మారిందని దీని విషయమై సమస్యలు తన దృష్టికి వచ్చాయని స్థానికులతో చర్చించి ,సంప్రదింపులు జరిపి 20 అడుగుల రోడ్డు ఏర్పాటుకు ఆమోదం వచ్చిందని ఆయన తెలిపారు. అన్ని రోడ్లను ఎండు నుంచి ఎండ్ వరకు నిర్మించే విధంగా ముఖ్యమంత్రి అనుమతితో చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న మూడు నెలలలో దస్తగిరి సాహెబ్ కాలనీ వద్ద ఏర్పాటు చేయనున్న రోడ్డును పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కన్న ఎక్కువ పూర్తి చేయడం జరుగుతుందని ఈ విషయమే నగర ప్రజలు కొంత సమయంలో పాటించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పరిశ్రమలు అభివృద్ధి చెందితేనే జిఎస్టి వస్తుందని ద్వారా ఆదాయ వనరులు పెరుగుతాయని సంక్షేమ , అభివృద్ధి పథకాలను మరింత పెంచవచ్చని ఆయన తెలిపారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఎప్పటి నుంచో సమస్యలు ఉన్న దస్తగిరి సాహెబ్ కాలనీ రోడ్డు విస్తరణ పనులు నేడు 143 లక్షల రూపాయలతో చేపట్టడం జరిగిందన్నారు. 20 అడుగుల మేర రోడ్డును నిర్మించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. 2014-2019 నాటికన్నా మంత్రి పొంగూరు నారాయణ ఇంకా ఉత్సాహంగాపనిచేస్తున్నారని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరభ్యంతరంగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ దేవరకొండ సుజాత అశోక్, నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ స్థానిక కార్పొరేటర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓక పవిత్రమైన ఆద్యాత్మిక కార్యక్రమే గిరిప్రదక్షిణ

**-గిరి ప్రదక్షిణతో అనేక ఉపయెగాలు.**
**-ఘనంగా కుందుర్పిలో గిరి ప్రదక్షిణ.**
**-కుందుర్పమ్మ ఆలయంలో పౌర్ణమి రోజున విశేష పూజలు.**
**-భక్తులు ఆధ్వర్యంలో ఐదవ గిరిప్రదక్షిణ.**
**-అధిక ఉష్ణోగ్రతను అదిగ మించి 4గంటలు పాటు పాల్గొన్న భక్తులు.**





**కుందుర్పి ,మే,4, జన సముద్రం న్యూస్:**

తమళ నాడులోని పేరు మెసిన దివ్యమైన క్షేత్రంమైన ఆరుణచల పరమేశ్వర గిరి ప్రదక్షిణ తరహాలో కుందుర్పిలో గిరి ప్రదక్షిణ అంటే ఒక పవిత్రమైన ఆధ్యాత్మిక కార్యక్రమం అని ఆలయ ధర్మకర్త సత్యనారాయణ శాస్త్రి పేర్కొన్నారు. శని వారం పౌర్ణమి రోజున సందర్భంగా మండల కేంద్రము అయిన కుందుర్పిలో 6వ , కుందుర్పమ్మ గిరి ప్రదక్షిణ కార్యక్రమం భక్తులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేసవి కాలం దృష్ట్యా సుమారు 40 డిగ్రీల అధిక ఉష్ణోగ్రత నెలకొన్న భక్తులు భక్తిభావంతో అధిగమించి నాలుగు గంటలు పాటు ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తొలత కుందుర్పమ్మకు అభిషేకం,మహ మంగళ హారతి ,వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ విశేష పూజలు చేపట్టారు. అనంతరం మేళతాళాలతో తప్పేట్టు మెదుతో , వీరభద్ర, కోటలక్ష్మీ నరసింహ, ఆంజన్న,బసవన్న, చంద్రమలేశ్వర, కోదండ రామ, కాలభైరవుడు, నీలకంఠ, లక్ష్మీ వెంకటేశ్వర, బొమ్మలనాయుడేశ్వర,మారేమ్మ, ముత్యాలమ్మ, గుమ్మటం శివాలయం,మండ్లీచెరువు మల్లికార్జున, స్వామి ఆలయం కు రహదారీ గూండా ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. భక్తులు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నియమనిష్టితో భక్తి గేయాలు ను అలపిస్తు భజనలు చేస్తూ ఈ కార్యక్రమం మందుకు కొనసాగింది. కాషాయ రంగు జెండాలను చేత ఫట్టి జై శ్రీరామ్,జై కుందుర్పమ్మ కుందుర్పమ్మ,జై పరమేశ్వర ,జైపార్వతి మాత జైచిరంజీవా, నామస్మరణతో ప్రదక్షిణ కార్యక్రమం దద్దరిల్లింది. ఈ కార్యక్రమానికి భక్తులు ప్రజలు నుంచి విరివిగా పాల్గొనేలా విశేష స్పందన లభించింది.

ఈ సందర్భంగా వ్యక్తులు మాట్లాడుతూ. ఇది ఒక కొండ లేదా పర్వతం చుట్టూ ప్రదక్షిణ చేయడంమే గిరి ప్రదక్షిణ అన్నారు..

ఈ కార్యక్రమంను హిందూ, బౌద్ధ, జైన మతాలలో పవిత్రమైనదిగా భావించబడుతుందిని వివరించారు. గిరి ప్రదక్షిణ చేయడం వల్ల ఉపయోగాలును తెలిపారు.

ఆధ్యాత్మిక శక్తి పెరుగుదల, మనస్సు శుద్ధి ,శారీరక ఆరోగ్యం,

పాపాల పరిహారం,

ఇంట్లో శాంతి, సౌభాగ్యం నెలకొంటాయన్నారు.

కుందుర్పమ్మ దేవత గిరి ప్రదక్షిణపై వివరించారు. కుందుర్పిలో ఇప్పటికే నాలుగు సారి గిరి ప్రదక్షిణ జరిగినదని ప్రస్తుతం. ఐదవ గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ప్రతి పౌర్ణమి సందర్భంగా ఈ కార్యక్రమం జరుగుతుంది. మన గ్రామంలోని అనేక దేవతలకు పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులు భక్తిశ్రద్ధలతో నియమ నిష్టితో పాల్గొనడం విశేషం. అనంతరం భక్తులుకు తీర్థ ప్రసాదం అందించారు, అనంతరం కుందుర్పి వాసి,మల్లా ,గోవింద నాయుడు ఆర్థిక సౌజన్యంతో అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు ,మహిళలు, యువకులు, విరివిగా గ్రామస్తులు పాల్గొన్నారు.

## భీమవరం పట్టణంలో డ్రైనేజీ సమస్య ప్రజల ఆగ్రహం

భీమవరం మున్సిపాలిటీ
పరిశుభ్రతే మన లక్ష్యం • అభివృద్దే మన గమ్యం



**భీమవరం మే 04 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరం పట్టణంలోని గునుపూడి వంతెన సామిపం లో కాలనీల్లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా మారింది. రోడ్ల మధ్యలోనే మురుగు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ లీకేజీ కారణంగా రహదారులు చెదిరిపోతూ, ప్రయాణికులకు ప్రమాదకరంగా మారాయి.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, మురుగు నీరు రోడ్లపైకి వచ్చి చెత్తతో కలిసిపోవడంతో దుర్వాసన వ్యాపిస్తోంది. దీనివల్ల దోమలు పెరిగి, డెంగ్యూ, మలేరియా, డయేరియా, వైరల్ మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రోజూ ఈ మార్గంలో వెళ్లే ప్రజలు, వాహనదారులు నీటి గుంతల వల్ల ప్రమాదాలకు గురవుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో పరిస్థితి మరింత విషమంగా మారిందని స్థానికులు చెబుతున్నారు.

ఈ సమస్యపై వెంటనే స్పందించి, శాశ్వత పరిష్కారం చేయాలని మున్సిపల్ అధికారులను ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

డ్రైనేజీ లైన్లను శుభ్రపరచడం, మరమ్మతులు చేయడం ద్వారా సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరుతున్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను

**విజయవాడ జనసముద్రం ప్రతినిధి సురేష్**




విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో జనసేన నాయకులు కొంపల్లి అరుణ్ కుమార్ (నాని) ఆధ్వర్యంలో బీసెంట్ రోడ్డులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. అనంతరం బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, మన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ప్రజలకు నాయకులు, కార్యకర్తలు చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు నాని చలివేంద్రం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. జనసేన పార్టీలో సేవా కార్యక్రమాలు చేసే ప్రతి ఒక్క జన సైనికుడికి తాను అండగా ఉంటానని తెలిపారు. జనసేన పార్టీ సభ్యత్వాలు ఇప్పటికే పూర్తయ్యాయని, త్వరలో పార్టీ ఏర్పాటు చేయనున్న కమిటీల్లో పార్టీలో కష్టపడి నాయకులకి, కార్యకర్తలకి, జనసైనికులకి వీర మహిళలకి ప్రాధాన్యత కచ్చితంగా ఉంటుందని స్పష్టం చేశారు.

అనంతరం జనసేన పార్టీ నాయకులు కొంపల్లి అరుణ్ కుమార్ నాని మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా సహాయ సహకారాలతో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వెల్లడించారు. సామినేని ఉదయభాను ప్రోత్సాహంతో పార్టీ సభ్యత్వాలలో కూడా 3,000 వేలకు పైగా సభ్యత్వాలు చేసినట్లు వెల్లడించారు. జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగొనంగా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ జనసేన పార్టీ సెంట్రల్ నియోజకవర్గ పీఓసీ బొల్లిశెట్టి వంశీకృష్ణ, జనసేన పార్టీ పీఏసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీమతి పోతిరెడ్డి అనిత, కృష్ణ పెన్నా రీజియన్ కోఆర్డినేటర్ శ్రీమతి రావి సౌజన్య, విజయవాడ జనసేన పార్టీ నాయకులు గాదిరెడ్డి అమ్ములు, కొమ్మవరపు భాను ప్రసాద్, బెస్ట్ హాస్పిటల్ డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ, దోమకొండ అశోక్, రుద్ర శేఖర్ నాయుడు, శ్యాం ప్రసాద్, రామాయణపు కోటి, మద్దిల రామకృష్ణ, మంటాడ విజయ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# కొయ్యలగూడెం మండలంలో భారీ మట్టి తవ్వకాలు సిపిఎం

**జనసముద్రం న్యూస్, మే 04,**
**కొయ్యలగూడెం మండల రిపోర్టర్,**



ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం, కొయ్యలగూడెం మండలంలోని పలు ప్రాంతాల్లో అనుమతులు లేకుండా భారీ స్థాయిలో మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శ్రీరగట్టు, ఎర్రంపేట పరిధిలోని పులపాకుల చెరువు, శరత్ చంద్ర చెరువుతో పాటు దిప్పకాయలపాడు గ్రామంలోని రాచేరు వద్ద పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయని ఈ నేపథ్యంలో సీపీఎం మండల కార్యదర్శి శుక్లబోయిన రాంబాబు ఇరిగేషన్ శాఖ అధికారులతో పాటు ఎమ్మార్వోకు ఫిర్యాదు చేశారు. అనుమతులు లేని చెరువుల వద్ద జరుగుతున్న తవ్వకాలను వెంటనే నిలిపివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, చెరువుల నిర్మాణం దెబ్బతినడంతో పాటు పరిసర ప్రాంతాల పర్యావరణానికి నష్టం కలుగుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు త్వరితగతిన స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# సేవా పథంలో అంతర్జాతీయ గుర్తింపు...
## మొగతడకల లక్ష్మీ రమణికి 'ఉత్తమ అధ్యక్షురాలు' అవార్డు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 4 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

విశాఖపట్నం వేదికగా ఆదివారం రాత్రి జరిగిన లయన్స్ క్లబ్ 316 మల్టిపుల్ డిస్ట్రిక్ట్ కన్వెన్షన్‌లో ద్వారకాతిరుమల మాజీ జడ్పీటీసీ, లయన్స్ క్లబ్ రీజియన్ VI, జోన్ I డైనమిక్ అధ్యక్షురాలు లయన్ పీ ఎం జే ఎఫ్ మొగతడకల లక్ష్మీ రమణి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. సమాజ సేవలో ఆమె కనబరుస్తున్న అంకితభావానికి గుర్తింపుగా "ఉత్తమ అధ్యక్షురాలు" అవార్డు వరించింది.లయన్స్ క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు లయన్ ఏపీ సింగ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, లక్ష్మీ రమణి కి ఈ అవార్డును అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. తన పదవీ కాలంలో వినూత్న కార్యక్రమాలతో జోన్‌ను ముందుండి నడిపించినందుకు గాను ఈ పురస్కారం లభించింది.అంతర్జాతీయ స్థాయి నాయకుల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం పట్ల స్థానిక లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# గోమతలను పట్టించుకోని గో-సంరక్షణ సమితి

**జనసముద్రం న్యూస్,మే 4,ఏలూరు:-**



నిత్యం వందల వాహనాలు,ఒక్క పక్క వ్యాపార సముదాయాలు,ఉన్న ఏలూరు 1వ పట్టణ పరిధిలోని జయశ్రీ మొబైల్స్ నుండి పాండురంగ థియేటర్ వరకు గల రహదారిలో సాయంత్రం అయితే చాలు పక్క ఆ ఉన్న చేపల మార్కెట్ లో ఉండే గోవులు మెయిన్ రోడ్డు మీదకి వచ్చి మాకు నో రూల్స్,నో ట్రాఫిక్ అన్నట్లుగా రోడ్డుకి అడ్డంగా నిలబడి అటుగా వెళ్లాల్సిన వాహనాలకు దారి ఇవ్వకుండా చేస్తున్నాయి.గోమాతల రక్షణ కోసం ఏలూరు లో ఉన్న గో సంరక్షణ నిద్రపోతుంద అనే అనుమానం ఏలూరు ప్రజలలో కలుగుతుంది.అస్సలు ఈ గోవులు యజమానులు ఉన్నారా లేరా?? అనే అనుమానం కలుగుతోంది.సదరు సంఘటనపై ఏలూరు కార్పొరేషన్ కూడా నిమ్మకుండి పోవటం హాస్యాస్పదం అని నెటిజన్లు హర్షాన్ని వ్యక్త పరుస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు కానీ గో- సంరక్షణ సమితి కానీ తగు చర్యలు తీసుకొని రోడ్ల మీదకి వస్తున్న గోవులకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

# రైతు బజార్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే నాయకర్, టిడిపి ఇంచార్జి రామరాజు





**నరసాపురం,జనసముద్రం మే 4**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

నరసాపురం పట్టణంలోని 6వ వార్డులో ఉన్న రైతు బజార్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ సందర్శించి ప్రజలతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా రైతులు, వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.
రైతు బజార్‌లో వ్యాపారస్తులు పట్టికలో పేర్కొన్న ధరల కంటే అధిక ధరలు వసూలు చేస్తున్నారా లేదా అనే విషయాన్ని ప్రజలను ప్రశ్నించి వివరాలు సేకరించారు. అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగుతున్నాయో తెలుసుకొని, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, రైతు బజార్‌లో మౌలిక సదుపాయాల పరిస్థితిపై కూడా విచారణజరిపి, అధికారులు సమయానికి స్పందిస్తున్నారా లేదా అన్న విషయంపై ఆరా తీశారు. రైతు బజార్ల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, ఏం సి చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ దేసినీడి గంగాధర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, కోటిపల్లి సురేష్,బల్ల వెంకటేశ్వరరావు, అరేటి వేణు,అంబటి అరుణ,శశి దేవి ,గోరు సత్తిబాబు, వాతడి రమేష్ జనసేన, టిడిపి, బిజేపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పోలవరం నియోజకవర్గం ఎన్నికల అధికారి ఎన్ వి రమణ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ ఐ ఆర్ పోలవరం నియోజకవర్గ బిజెపి1 చిటికిన రమేష్

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల**
**రిపోర్టర్ ఈ.మనోహర్, మే 04,**



త్వరలో ప్రారంభమయ్యే ఎస్ ఐ ఆర్ ఓటర్ల సమగ్ర సర్వే కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గం ఈ ఆర్ ఓ ఎన్నికల అధికారిగా ఉన్నటువంటి జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఆర్డీవో శ్రీమతి ఎం.వి రమణ గారిని జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగినది ఈ సందర్భంగా జరగనున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో సహకారం అందించాలని కోరడం జరిగింది,
ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించేందుకు కృషి చేయాలని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో నాతో పాటుగా జిల్లా ప్రధాన కార్యదర్శి వీరవరపు నివాస్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు వేమూరి శ్రీనివాస్, పశ్చిమగోదావరి జిల్లా ఓబీసీ మోర్చ ఇన్చార్జ్ మోడేపల్లి నాగు, జంగారెడ్డిగూడెం పట్టణ శాఖ అధ్యక్షులు సుధాకర్ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్టులు తాసిల్దార్ కు, పోలీసులకు వినతి పత్రం అందజేత

- వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.
-మనీషా కు చట్టం చేతిలోకి తీసుకోనే అధికారం ఎవరిచ్చారు.
- మనీషాపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.
- ఇకనైనా జర్నలిస్టుల పైన దాడులుకు పాల్పడకుండా రక్షణ కల్పించాలి.
- దళిత కుటుంబానికి చెందిన లక్ష్మీనారాయణకు వెంటనే క్షమాపణ చెప్పాలి.
- మనం జర్నలిస్ట్ ఒకవేళ తప్పుడు వార్తలు రాసి ఉంటే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి.
- మనీషా మీద వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ సంఘాలు తెలియజేశారు.





**కుందుర్పి,మే.4,జనసముద్రం న్యూస్ :**

నేటి సమాజంలో ఎన్నడు లేని విధంగా జర్నలిస్టుల పైన, పత్రిక విలేకరుల పైన దాడులు దౌర్జన్యాలు హత్యలు జరుగుతూనే ఉన్నాయి, నిత్యం సమాజంలో అవినీతి, అక్రమాలు వెలుగుతీస్తూ,,,నిజ నిజాలు నిర్భయంగా రాస్తూ,,, అసమానతలను వెలుగులోకి తీస్తూ,సమాజహితంకోసం పనిచేస్తున్న విలేకరులకు, జర్నలిస్టులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వ అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు, గీతం కాలేజీలో అవినీతి అక్రమాలు, నిజాలు నిర్భయంగా రాస్తున్నందుకే, గీతం కాలేజీ యాజమాన్యం వీధి రౌడీల్లా ప్రవర్తిస్తూ,,, సభ్య సమాజం తలదించుకునే విధంగా,,, ఇంటికి వెళ్లి జర్నలిస్ట్ లక్ష్మీనారాయణ పైన, భార్య పిల్లల పైన దాడి చేసి,కొట్టి భయభ్రాంతులకు గురిచేసి, అవమానించడం చాలా దారుణమైన దుర్మార్గమైన చర్య అని, ఎమ్మార్పీఎస్ అనంతపురం శ్రీ సత్యసాయి ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరుస్వామి మాదిగ తీవ్రంగా ఖండిస్తున్నారు. పోలీసుల అధికారులు వెంటనే గీతం కాలేజీ యాజమాన్యం పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని, దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేయడమైనది. కార్యక్రమంలో సత్య సాయి జిల్లా అధ్యక్షులు గంగాద్రి మాదిగ,మరియు ఎమ్మార్పీఎస్ మడకశిర నియోజకవర్గం అధ్యక్షులు టి చందు మాదిగ, హిందూపురం పార్లమెంటు అధ్యక్షుడు శంకర్ మాదిగ, రామాంజనేయులు మాదిగ మొదలగు వారు పాల్గొన్నారు.

# మాచర్లలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభం విద్యార్థులకు గొప్ప అవకాశం!
## ఎంపీ, ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేసిన నవులూరి శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, మే 4 :**





నవులూరి శివారెడ్డి

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో కేంద్రీయ విద్యాలయం రాబోయే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించబడటం శుభ పరిణామం అని, కేంద్రీయ విద్యాలయానికి ప్రత్యేక భవన నిర్మాణం పూర్తయ్యే వరకు, జిల్లా పరిషత్ హైస్కూల్ బాయ్స్, మాచర్లలోనే తాత్కాలికంగా క్లాసులు నిర్వహించబడతాయని మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి పేర్కొన్నారు.

**ప్రత్యేక కృతజ్ఞతలు**

ఈ మహత్తర విద్యా సంస్థ ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు మరియు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి మాచర్ల ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. "మాచర్ల విద్యార్థుల భవిష్యత్తుకువెలుగునిచ్చినఎంపీలావుశ్రీకృష్ణదేవరాయలుకి హృదయపూర్వక ధన్యవాదాలు!"
"విద్యాభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి నవులూరి శివారెడ్డి వందనాలు తెలియజేశారు

# ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం
## 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు : జాతావతు రాంబాబు నాయక్

**జనసముద్రంన్యూస్, మే4 ;**

ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డా. జాతావతు రాంబాబు నాయక్ జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహిస్తున్న సమాజ సేవలో భాగంగా, రాంబాబు నాయక్ ఫౌండేషన్ తరపున ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించబడుతుంది.

**అర్హతలు & వివరాలు:**

వినుకొండ, మాచర్ల నియోజకవర్గాలు మరియు చిలకలూరిపేట అర్బన్ ప్రాంతాలలోని విద్యార్థులకు వర్తింపు.
ప్రతి గ్రామం / తండా / గూడెం లోని ఎస్టీ విద్యార్థుల్లో 500 పైగా మార్కులు సాధించినవారిలో మొదటి స్థానంలో నిలిచిన వారికి
రూ. 5,000/- నగదు బహుమతి అందజేయబడుతుంది. ఇది ప్రతిభను ప్రోత్సహించడానికి మరియు విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడటానికి చేసిన ఒక చిన్న ప్రయత్నం.



జాతావతు రాంబాబు నాయక్
ఏఐబిఎస్ఎస్ ఏపీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ.

సంప్రదించవలసిన నంబర్లు:
7799054888,9701045007,9182524509
మీ విజయం మా గర్వం మీ భవిష్యత్తు మా ఆశయం!



అభ్యసనంలో ముందుకు సాగుతూ మీ లక్ష్యాలను సాధించండని జాతావతు రాంబాబు నాయక్ ఫౌండేషన్ చైర్మన్, ఏపీ ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జటావతు రాంబాబు నాయక్ తెలియజేశారు.

# నిర్మల కిషోర్ కుటుంబాన్ని పరామర్శించిన భాజపా శ్రేణులు.

- ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు కారంకి శ్రీనివాస్.
- ఏలూరు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్.
- ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు ఏలూరు జిల్లా ఇంచార్జ్ కాట్నేని కృష్ణ ప్రసాద్.

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల**
**రిపోర్టర్ ఈ.మనోహర్, మే 04,**





భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్ కుటుంబాన్ని భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, రాష్ట్ర నాయకులు కారంకి శ్రీనివాస్, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా ఇంచార్జ్ కాట్నేని కృష్ణ ప్రసాద్ లో ఎర్నగూడెంలో బొల్లిన నిర్మల కిషోర్ స్వగృహంలో ఆమెను కలిసి పరామర్శించారు ఇటీవల సందర్భంగా నిర్మల కిషోర్ అత్తగారైన బొల్లిన జయలక్ష్మి మృతి చెందిన సందర్భంగా ఎర్నగూడెం లోని వారి స్వగృహం వద్ద ఆమె చిత్రాపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు నేతలు తెలిపారు నిర్మలా కిషోర్ ను పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, కేంద్ర రాష్ట్ర నాయకులు శరవాణిలో పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు జిల్లాలోని పలువురు కూటమి నాయకులు జయలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.ని కలిసిన.. వైసిపి స్టేట్ జనరల్ సెక్రటరీ జూపూడి ప్రభాకర్ రావు







**నెల్లూరు, మే 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు రాంజీ నగర్ వైసిపి సిటీ ఆఫీస్ లోవైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డినివైసిపి స్టేట్ జనరల్ సెక్రటరీ జూపూడి ప్రభాకర్ రావు కలిశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి జూపూడి ప్రభాకర్ రావు నిపుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు.
అనంతరం నెల్లూరు నగర నియోజకవర్గ ఎస్సీ సెల్ నేతలను పేరుపేరునా జూపుడి ప్రభాకర్ రావు కి.శ్రీచంద్రశేఖర్ రెడ్డి పరిచయం చేశారు.
తాజా రాజకీయ అంశాలపై.. జూపూడి ప్రభాకర్ రావు ఎస్సీ సెల్ నేతలతో మాట్లాడారు.

## గ్రామపంచాయతీ సర్పంచులు పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా

### జిల్లేళ్లగూడెం గ్రామ పంచాయతీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం, ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

**జనసముద్రం న్యూస్, మే 04,**

ఏలూరు జిల్లా, పోలవరం మండలం లో గ్రామపంచాయతీ సర్పంచ్‌లు తమ పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా పోలవరం మండలంలోని సర్పంచులందరికీ ఘన సన్మాన కార్యక్రమాన్ని జిల్లెళ్ల గూడెం గ్రామ పంచాయతీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రతి సర్పంచ్‌ను హృదయపూర్వకంగా అభినందించారు, తమ పదవీకాలంలో గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసిన సర్పంచులు నిజంగా ప్రశంసనీయులని పేర్కొన్నారు, గ్రామ పంచాయతీలు గ్రామీణాభివృద్ధికి పునాది రాళ్లవంటివని, ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలను పరిష్కరించడంలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రభుత్వ పథకాలను





సమర్థవంతంగా అమలు చేసి ప్రతి ఇంటికీ చేరవేసి గ్రామాలను అభివృద్ధి దిశగా నడిపినందుకు ప్రతి సర్పంచ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు,
ఇలాంటి సన్మాన కార్యక్రమాలు నాయకులకు మరింత ఉత్సాహాన్ని, సేవా తపనను పెంపొందిస్తాయని, భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు,
గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు,
ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర. వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు బుగ్గ. మురళీకృష్ణ, వైస్ ఎంపీపీ మీడియం. సింగరాజు, ఉప సర్పంచ్ కోరసిక. శ్రీనివాస్, మైగాపుల. దుర్గాప్రసాద్, పొడుం. శ్యామ్ కుమార్, అక్క బత్తుల. రాజు, సోబ్బన. మోహన్, సుంకర. రామ్ కుమార్, మాధవ సాయి, అప్పు, పోలవరం మండలం 12 పంచాయతీ సర్పంచులు వార్డ్ మెంబర్లు నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విలువలతో కూడిన విద్యే లక్ష్యం-ఒంటిమిట్ట సిఐ వెంకటేశ్వర్లు

**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ మే 4:**

విలువలతో కూడిన విద్య లక్ష్యంగా విద్యార్థులు విద్యను అభ్యసించాలని ఒంటిమిట్ట సిఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు
స్థానిక బాలబాలికల్లో సాంస్కృతిక అవగాహన మరియు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే లక్ష్యంతో, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో 'విశ్వహిత బాల వికాస్' 30 రోజుల వేసవి శిక్షణ శిబిరాన్ని సోమవారం ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు ప్రారంభించారు
అత్యంత ఉత్సాహంగా సాగుతోంది. హిందూ సంప్రదాయం, నైతిక విలువలు, కోలాటం మరియు ఆధునిక విద్యా విధానాల కలయికతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.

**నిర్వహణ మరియు మార్గదర్శకత్వం:**
ఈ శిబిరం నిర్వాహకులు బోగా శ్రీహరి రామకృష్ణ మరియు బోగా గీతా దేవి . గురువులు రూపకృష్ణ భీమిశెట్టి వెంకటసుబ్బయ్య . సహాయకులు కె. వెంకటేశ్వర్లు, జె. సుబ్బారాయుడు, ఎం. శ్రీహరి ఆధ్వర్యంలో జరుగుతోంది.
బోగా వెంకటసుబ్బయ్య మరియు పుత్త నరసయ్య మార్గదర్శకత్వంలో పిల్లల శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఎదుగుదలకు అవసరమైన శిక్షణను అందిస్తున్నారు.





**శిక్షణలోని ముఖ్యాంశాలు:**
- అధ్యాత్మికం & మేధస్సు: భగవద్గీత శ్లోకాలు, భక్తి అంశాలు మరియు పిల్లల ఆలోచనా శక్తిని పెంచే 'మైండ్ గేమ్స్'.
- సాంస్కృతిక కళలు: మన సంప్రదాయ కళ అయిన కోలాటంపై ప్రత్యేక శిక్షణ.
- జీవన నైపుణ్యాలు: ఆత్మవిశ్వాసం, వినయం మరియు సేవాభావాన్ని పెంపొందించే ప్రత్యేక తరగతులు.

**ఉచిత ప్రవేశం - విశేష స్పందన:**
సామాజిక బాధ్యతగా ఈ శిబిరాన్ని ఎటువంటి ప్రవేశ రుసుము లేకుండా ఉచితంగా నిర్వహిస్తున్నారు. ప్రారంభమైన అతి తక్కువ కాలంలోనే ఈ కార్యక్రమం ప్రజల నుండి విశేష ప్రశంసలు అందుకుంది. ప్రస్తుతం 100 మంది చిన్నారులు ఈ శిబిరంలో శిక్షణ పొందుతున్నారు.
ముఖ్య గమనిక:
విద్యార్థుల సంఖ్య పరిమితికి మించడంతో ప్రస్తుతం అడ్మిషన్లు నిలిపివేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అయితే, ఆసక్తి గల వారు మరియు తల్లిదండ్రులు స్వామివారి సన్నిధిలోని ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుగుతున్న ఈ శిక్షణను స్వయంగా వచ్చి తిలకించవచ్చని కోరారు.
"పిల్లలను కేవలం విద్యావంతులుగా మాత్రమే కాకుండా, సంస్కారవంతులుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. 'అందరినీ ప్రేమించు – అందరికీ సేవ చేయి అనే భావనను వారిలో పెంపొందించడానికి ఈ శిబిరం ఒక చక్కని వేదిక," అని నిర్వాహక కమిటీ పేర్కొంది.

## గ్యాస్ ధరల మంట.. రోడ్డు ఎక్కిన ప్రజలు, సిలిండర్లతో నిరసన

### గ్యాస్ ధరల పెంపుపై ఎమ్మిగనూరులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు మే 4**

దేశవ్యాప్తంగా చమురు సంస్థలు గ్యాస్ సిలిండర్ ధరలను భారీగా పెంచడంపై సామాన్యుడు, హోటల్ యజమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 19 కేజీల వాణిజ్య (కమర్షియల్) సిలిండర్‌పై రికార్డు స్థాయిలో దాదాపు ₹993 వరకు పెంచడం, అలాగే 5 కేజీల సిలిండర్‌పై ధరలు పెంచడంపై వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు నిరసనలు చేపట్టాయి.నిరసనల హోరు:ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలోని ప్రధాన నగరాల్లో, పట్టణాల లోనూ ముఖ్యంగా విశాఖపట్నం, తిరుపతి, హైదరాబాద్‌లలో ఖాళీ సిలిండర్లు, స్టవ్‌లతో రోడ్లపైకి వచ్చిన నిరసనకారులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ ప్రకారంగానే ఎమ్మిగనూరు లోని సోమప్ప సర్కిల్ కూడలిలో ఈరోజు అనగా సోమవారం మే 4వ తేదీన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి, గ్యాస్ సిలిండర్ కు పూలమాలలు వేసి, ఆగ్రహం వ్యక్తం







చేస్తూ వినూత్నంగా నిరసన తెలియజేయడం జరిగింది.
ఈ సందర్భంగా ఏఐటీయూసి నేత తిమ్మగురుడు మాట్లాడుతూ.. వాణిజ్య సిలిండర్ ధర పెరగడం వల్ల హోటల్స్, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లపై భారం పడి, సామాన్యులకు భోజనం రేట్లు కూడా పెరిగే అవకాశం ఉందని వారు విమర్శించారు. కావున కేంద్రం ఇప్పటికైనా పెంచిన ధరలను తగ్గించకపోతే పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని వారు ఆందోళన వ్యక్తం చేశారు.
ఏఐటియుసి నిరసనకారుల డిమాండ్
పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి
చిన్న వ్యాపారులను ఆదుకోవాలి
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎఐటియుసి నేత తిమ్మ గురుడు మరియు సంఘ సభ్యులు, ప్రజలు..

## నెల్లూరులో భారీ అగ్నిప్రమాదం

- మంత్రి నారాయణ ఆదేశాలతో రంగంలోకి అన్నంగి ప్రసాద్ బృందం
- సమయస్ఫూర్తితో నలుగురికి తప్పిన ప్రాణాపాయం


**నెల్లూరు, మే 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

నెల్లూరు సిటీ 39వ డివిజన్ మూలాపేటలోని బ్రాహ్మణ వీధిలో భారీ అగ్నిప్రమాదం జరిగింది.మంత్రి నారాయణ ఆదేశాల మేరకు 39వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ అన్నంగి ప్రసాద్ వారి బృందం యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టింది. ఆదివారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు హజ్రత్ ఇల్లు మంటల్లో చిక్కుకుంది. ఈ విషయం తెలుసుకున్న మంత్రి నారాయణ తక్షణమే స్పందించి, బాధితులకు అండగా నిలవాలని అ ప్రాంత టీడీపీ నేత అన్నంగి ప్రసాద్ ను ఆదేశించారు.ఏమాత్రం ఆలస్యం చేయకుండా అన్నంగి ప్రసాద్ తన బృందంతో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని, మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.ఇంట్లో ఉన్న నలుగురు కుటుంబ



సభ్యులను ప్రాణాపాయం నుండి క్షేమంగా బయటకు తీసుకువచ్చారు..సహాయక చర్యల్లో మైనారిటీ నాయకుడు రెహమాన్ వారి మిత్ర బృందం ప్రాణాలకు తెగించి పోరాడటంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది.మంటల తీవ్రతకు ఇంట్లోని ఏసీలు, ఫ్రిజ్, ఫర్నీచర్ సహా సుమారు 20 లక్షల విలువైన ఆస్తి కాలి బూడిదైంది. అనారోగ్య కారణాలతో రిటైర్మెంట్ తీసుకున్న హజ్రత్ కుటుంబం ఈ నష్టంతో ఆందోళన చెందుతోంది.మంత్రి నారాయణ మార్గదర్శకత్వంలో టీడీపీ నేతలు చూపిన చొరవను, వారి బృందం చేసిన కృషిని స్థానికులు కొనియాడుతున్నారు.సర్వం కోల్పోయిన ఈ పేద రిటైర్డ్ టీచర్ కుటుంబానికి తక్షణమే ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని





ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గంజా మనోహర్,దూజ మురళి కృష్ణ సింగ్,మిర్యాల దీనదయాల్,మైనారిటీ నాయకులు రెహమాన్, స్థానిక టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా 101 క్యాబినెట్ కమిటీ సమావేశం

**జనసముద్రం న్యూస్,చిన్న వాల్తేర్,మే5,**

సేవా పథంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుదామని వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ శ్రీ ఆర్.ఆర్.ఎస్. మహేష్ గార భవిష్యత్తు కార్యాచరణపై సభ్యులుతో సుదీర్ఘంగా చర్చించారు.
సమావేశంలోని ముఖ్యాంశాలు:
- 40 ఏళ్ల వేడుకలు: వాకర్స్ ఇంటర్నేషనల్ స్థాపించి 40 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా విశాఖపట్నంలోని ప్రధాన కూడళ్లలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.
- సంస్థాగత బలోపేతం: కొత్త క్లబ్‌ల ఏర్పాటుతో పాటు, నిష్క్రియాత్మకంగా ఉన్న (Sick Clubs) క్లబ్‌లను పునరుద్ధరించడంపై దృష్టి సారించారు.
- నైపుణ్య మార్గదర్శనం: క్లబ్‌ల నెలవారీ సమావేశాలకు క్యాబినెట్ సభ్యులు స్వయంగా హాజరై దిశానిర్దేశం చేయాలని, అలాగే »Walk Talk« అనే మంత్లీ బులిటెన్‌ను క్రమం తప్పకుండా విడుదల చేయాలని తీర్మానించారు.
- డిజిటల్ డేటా: క్లబ్ సభ్యులందరికీ ఐడి కార్డుల జారీ కోసం గూగుల్ షీట్ ద్వారా సభ్యుల డేటాను సేకరించాలని నిర్ణయించారు.
- సేవా సౌకర్యాలు: నగరంలోని ప్రముఖ ఆసుపత్రులు, షాపింగ్ మాల్స్‌తో చర్చించి వాకర్స్ సభ్యులకు ప్రయోజనం చేకూరేలా అంగీకార పత్రాలు (MOU)



కుదుర్చుకోనున్నారు.
- తదుపరి సమావేశం: మూడవ క్యాబినెట్ మీటింగ్‌ను అనకాపల్లిలో నిర్వహించాలని నిశ్చయించారు.
జోనల్ కోఆర్డినేటర్ శ్రీ దండు నాగేశ్వరరావు సూచన మేరకు, భవిష్యత్ క్యాబినెట్ మీటింగ్లలో క్లబ్ ప్రెసిడెంట్స్ మరియు సెక్రటరీలతో గ్రూప్ ఫోటోలు తీయాలని కమిటీ ఏకగ్రీవంగా అంగీకరించింది.
ఈ సందర్భంగా గవర్నర్ శ్రీ ఆర్.ఆర్.ఎస్. మహేష్ మాట్లాడుతూ, ప్రతి సభ్యుడు అంకితభావంతో పనిచేసి జిల్లా 101ను దేశంలోనే నంబర్ 1 స్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ శ్రీ బలిరెడ్డి సత్యనారాయణ, ట్రెజరర్ శ్రీ వి.వి. గణపతి, జాలి వాకర్ శ్రీ ఎం.వి.వి.ఎస్. రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ శ్రీ దండు నాగేశ్వరరావు మరియు స్టీరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మహానాడుకు ముస్తాబవుతున్న నెల్లూరు

- కిసాన్ సెజ్‌లో శరవేగంగా భూమిపూజ ఏర్పాట్లు
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి నారాయణ

**నెల్లూరు, మే 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం లోని కిసాన్ సెజ్‌లో ప్రతిష్టాత్మక మహానాడు భూమిపూజకు ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పనులను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సోమవారం పరిశీలించారు.
సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ రాజుతో చర్చించి పలు సూచనలు చేశారు.మూడు రోజులపాటు పార్టీ అధినేత,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడురోజుల పాటు జిల్లాలో ఉండనుండటంతో యంత్రాంగం అప్రమత్తమై భద్రత సర్వం సిద్ధం చేస్తోంది.ఈ పర్యవేక్షణలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్



అబ్దుల్ అజీజ్, వాటర్ వేస్ చైర్మన్ జెడ్ శివప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ తదితర నేతలు పాల్గొన్నారు.

## పుడమి తల్లి కి ప్రకృతి వ్యవసాయం తో మేలు





**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే 04**

రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో రైతంగం పరిస్థితి దృష్టిలో పెట్టుకొని ఎల్ నీనో దృష్యా పచ్చిరొట్ట ఎరువు కి బదులుగా 25రకాలు తో చింతలపూడి మండలం ఎండపల్లి శివ కృష్ణ బయో రిసోర్స్ సెంటర్ నందు 285 నవధాన్యాలు కిట్లు తయారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎండపల్లి గ్రామ నాయకులు గుత్తా వెంకటేశ్వరావు,గుత్తా సత్యనారాయణ ఎండపల్లి, రాఘవాపురం రైతు సేవా కేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, బయో రిసోర్స్ సెంటర్ యజమాని య పుల్లారావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీనివాస వర్మ, రైతులు పాల్గొన్నారు

## గిద్దలూరు మైనార్టీ సెల్ చైర్మన్‌గా ఖాసిం షరీఫ్

**మార్కాపురం, మే 4 (జన సముద్రం న్యూస్)**

గిద్దలూరు నియోజకవర్గ కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్‌గా కంభం పట్టణానికి చెందిన షేక్ ఖాసిం షరీఫ్ నియమితులయ్యారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డా. షేక్ మహబూబ్ వలి మార్కాపురంలో నియామక పత్రాన్ని అందజేశారు.
పార్టీ బలోపేతం, మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేయాలని మహబూబ్ వలి సూచించారు. ఖాసిం షరీఫ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



## ముగ్గళ్ళలో రేపు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 04 / జనసముద్రం న్యూస్ :**

స్థానిక ముగ్గళ్ళ గ్రామ సచివాలయంలో రేపు ఉదయం 10 గంటలకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి హాజరయ్యే రైతులు/పట్టాదారులు తప్పనిసరిగా తమ పాత పాసుపుస్తకాలను వెంట తెచ్చుకోవాలని, సచివాలయంలో పాత పాసుపుస్తకాలను సమర్పించి, కొత్త వాటిని తీసుకోవాలని సూచించారు.

## పిజిఆర్ఎస్ కు మూడు అర్జీలు

**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 04/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మూడు అర్జీలు అందాయని ఎంపీడీవో ఎం.భారతి తెలిపారు. రఘుదేవపురం పరిధిలోని దేవస్థానం భూముల వివరాలు, వాటి సర్వే నంబర్లు తెలపాలని రాపాకకు చెందిన కొల్లి రాజు ఆర్జీని అందించాగా, రాపాక తూముల వద్ద వీధి లైట్లు ఏర్పాటు చేయాలని సీతానగరానికి చెందిన జె.రాంబాబు అర్జినీ అందించాగా, వీటితో పాటు మరొక అర్జీ కూడా అందించినట్లు తెలిపారు.

# వైఎస్సార్సీపీకి ఆ పదకొండు కూడా రావు -మంత్రి నారాయణ .

- నెల్లూరు 3వ డివిజన్‌లో ముమ్మరంగా అభివృద్ధి పనులు.
- 1.43 కోట్లతో రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన
- ఆక్రమణలు తొలగించి 20 అడుగుల రోడ్డు నిర్మాణం
- 3 నెలల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశం
- వైసీపీకి వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కూడా రావు-మంత్రి నారాయణ



**నెల్లూరు, మే 4, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

అప్పులు తీరుస్తూనే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం మంత్రి నారాయణ

దేశానికి వచ్చిన పరిశ్రమల్లో 25% ఏపీకే రావడం శుభపరిణామం మంత్రి నారాయణ

నెల్లూరు నగరం 3వ డివిజన్ పరిధిలోని దస్తగిరి నగర్‌లో 1.43 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శంకుస్థాపన చేశారు. మంత్రికి స్థానిక ప్రజలు, నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గతంలో ఆక్రమణల కారణంగా 40 అడుగుల రోడ్డు కేవలం 12-15 అడుగులకే పరిమితమైందని, అయితే స్థానికులతో చర్చించి 20 అడుగుల వెడల్పుతో పనులు ప్రారంభించామని తెలిపారు. గత ప్రభుత్వం వదిలి వెళ్లిన 10 లక్షల కోట్ల రూపాయల అప్పులను తీరుస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, ఈ పనులను కేవలం 3 నెలల కాలంలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు .2025-26 ఆర్థిక సంవత్సరంలో దేశానికి వచ్చిన పరిశ్రమల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కే రావడం శుభపరిణామమని, దీని ద్వారా యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. రాజకీయ విమర్శలపై మీడియా ప్రశ్నలకు స్పందిస్తూ మహానాడు ఎక్కడపెట్టాలో చెప్పటానికి వాళ్లెవరని వైసీపీ నేతలను ప్రశ్నించారు .వాళ్ళ తీరు మారకపోతే వచ్చే ఎన్నికల్లో వైసీపీకి 11 సీట్లు కూడా రావన్నారు . గతంలో తాను నెల్లూరులో చేసిన 5,300 కోట్ల అభివృద్ధి రికార్డును ఈసారి అధిగమిస్తానని ,ప్రజల సహకారంతో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతానని తెలిపారు .

రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ నెల్లూరు నగరాభివృద్ధిపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, మేయర్ దేవరకొండ సుజాత అశోక్ ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, నగర అధ్యక్షుడు మామిడాల మధు,టీడీపీ ముఖ్యనేతలు సంక్రాంతి కల్యాణ్, కొమ్మారి విజయమ్మ , కాకర్ల గోవర్ధన్,రవణయ్య నాయుడు సుధీర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం.. అభివృద్ధి పనులపై సమీక్ష.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 4 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు దుర్గాదేవి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

ఈ సమావేశంలో మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సమగ్రంగా సమీక్షించారు.మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ గా సుదీర్ఘ కాలం సేవలందించి, పదోన్నతి పొందిన రామకృష్ణను అధికారులు నాయకులు ఘనంగా సన్మానించారు. ఆయన నిబద్ధతను అధికారులు కొనియాడారు. అనంతరం గ్రామ పంచాయతీలలో పన్నుల వసూలు ప్రక్రియను డిజిటలైజ్ చేసేందుకు ప్రభుత్వం కేటాయించిన 'ఫోన్ పే' మిషన్లను గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఆదేశాల మేరకు వేసవి దృష్ట్యా మండలంలోని ఏ గ్రామంలోనూ త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అందరం సమన్వయంతోపనిచేయాలనిఆయనపిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జడ్పీటీసీ శ్యామ్యూల్, ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, గుండుగోలనుకుంట సొసైటీ చైర్మన్ అద్దంకి శేఖర్, ఎంపిడిఓ ప్రకాశ్ గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళు రావు, ప్రధాన కార్యదర్శి అందుగుల



రాములు, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అడ్మిషన్ పేరుతో వల విసురుతున్న కార్పొరేట్ స్కూల్ యాజమాన్యం
## పేద విద్యార్థుల తల్లిదండ్రులపై పీజుల భారం


**భీమవరం మే 4 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన భీమవరం తో పాటు పాలకొల్లు నరసాపురం తణుకు ఆకివీడు ఉండి గణపవరం తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో కార్పొరేట్ స్కూళ్లలో అడ్మిషన్ల పేరుతో పేద విద్యార్థుల కు కార్పొరేట్ యాజమాన్యం వల్ల విసురుతుంది. కనీసం ప్లేగ్రౌండ్ వివిధ రకాల వసతులు లేకపోయినా విద్యాశాఖ అధికారులు కొన్ని స్కూళ్లకు పర్మిషన్లు మంజూరు చేయడం చర్చిని అంశంగా మారింది. అయినప్పటికీ, కార్పొరేట్ స్కూల్‌లలో అడ్మిషన్ పేరుతో పేద విద్యార్థులపై ఆర్థిక భారం పెరుగుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కావడంతో కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు, డొనేషన్‌లు, వివిధ రకాల ఛార్జీలు వసూలు చేస్తూ పేద కుటుంబాలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.

అడ్మిషన్ ఫీజుతో పాటు బిల్డింగ్ ఫండ్, డెవలప్‌మెంట్ ఫీజు, యూనిఫాం, పుస్తకాల పేరుతో వేల రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని పట్టించుకోకుండాయాజమాన్యాలు తమఇష్టానుసారంగా ఫీజులు నిర్ణయిస్తున్నాయని తల్లిదండ్రులు చెబుతున్నారు.

దీంతో పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు తమ పిల్లల చదువుల కోసం అప్పులు చేసి అధిక వడ్డీలతో శతమతమవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కొంతమంది తల్లిదండ్రులు అధిక ఫీజుల భారం భరించలేక పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు మార్చాల్సి వస్తోందని తెలిపారు. ప్రైవేట్ స్కూళ్లలో 25% కంపల్సరీ ఫ్రీ ఎడ్యుకేషన్ స్కీం ఉన్నప్పటికీ స్కూల్స్ యాజమాన్యం విద్యార్థి తల్లిదండ్రులకు ఈ స్కీం పై ఎటువంటి ఎటువంటి అవగాహన కల్పించే ప్రయత్నం చేయకుండా దోపిడీ అంశానికే మొగ్గుచూపడం విశేషం. ఈ విషయంపై సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి,




కార్పొరేట్ స్కూల్‌లపై తనిఖీలు నిర్వహించి, అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# బిజెపి శ్రేణులవిజయోత్సవ సంబరాలు
## యాంకర్ వాయిస్ పశ్చిమ బెంగాల్ అస్సాం పుదుచ్చేరి రాష్ట్రాలలో బిజెపి పార్టీ అద్భుత విజయం







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మే 4:**

వాయిస్ ఓవర్. పశ్చిమ బెంగాల్ అస్సాం పుదుచ్చేరి రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అద్భుత విజయం సాధించిన సందర్భంగా ఒంటిమిట్ట బస్టాండ్ ఆవరణములో బిజెపి నాయకులు చెరువు ఆయకట్టు చైర్మన్ పాటూరు గంగిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం బిజెపి నాయకులు కార్యకర్తలు బాణసంచా పేల్చివిజయోత్సవ సంబరాలు నిర్వహించి స్వీట్లు పంచి ఆనందోత్సవంతో కార్యకర్తలు మునిగిపోయారు ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో 15 సంవత్సరాల తర్వాత రాక్షస పాలన అంత మొందించి బిజెపి రావడం హిందువులకు రక్షణ కవచం లాంటి పార్టీ అక్కడ రావడం చాలా సంతోషంగా ఉంది అని అలాగే అస్సాం పుదుచ్చేరి లాంటి రాష్ట్రాల్లో కూడా బిజెపి విజయ దంక మోగించి బిజెపి అంటే సత్తా చాటడం ఆనందంగా ఉందని అలాగే మిగతా రాష్ట్రాల్లో కూడా ఆ శ్రీరాముడు దయవల్ల బిజెపి పార్టీ రావాలని కోరుకుంటున్నామని అన్నారు.

ఆరవ వెంకట సుబ్బారెడ్డి ఎస్ వి ప్రతాపరెడ్డి పలుకూరు సుబ్బరామయ్య దేరింగ్ల రామయ్య కట్టా హరి మల్లేశ్వరి రెడ్డి మల్లేష్ యాదవ్ బోడయ్య బ్యాంక్ సుబ్బయ్య మరియు సీనియర్ నాయకులు బాలరాజు శివరాజు పాల్గొన్నారు

# మే 15 లోగా పిడుగురాళ్ల బోధనాసుపత్రిలో ఓపీ సేవలు ప్రారంభించండి : జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి , మే 04**



మే 15 నాటికి పిడుగురాళ్ల బోధనాసుపత్రిలో ఓపీ సేవలు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వైద్యులు, వైద్య సిబ్బంది ఆరోగ్య సేవలు అందించేందుకు అవసరమైన సామాగ్రి వెంటనే మంజూరు చేయాలన్నారు. ఇప్పటికే ఆసుపత్రికి హాజరవుతున్న సిబ్బందితో స్థానికుల కోసం తాత్కాలిక ఓపీ సేవల కేంద్రం ప్రారంభించాలన్నారు.

నీట్ ఫలితాలు వెలువడి కౌన్సెలింగ్ పూర్తయ్యేనాటికి హాస్టళ్ల నిర్మాణం, వైద్య కళాశాల నిర్మాణం పూర్తి కావాలన్నారు.

మెడికల్ కాలేజీ వద్ద ఇది వరకే బస్ స్టాప్ ఏర్పాటు చేశామని, మాచర్ల, గుంటూరు మీదుగుగా నడిచే మూడు సర్వీసులు కాలేజీ వద్ద నిలుస్తున్నాయని జిల్లా ప్రజా రవాణా అధికారి అజిత కుమారి వెల్లడించారు.

స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పిడుగురాళ్ల మెడికల్ కళాశాల నిర్మాణంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ ప్రసూన, డీఎంహెచ్ఓ రవి, జిల్లా ఎన్టీఆర్ ఆరోగ్య సేవ కోఆర్డినేటర్ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవళ్ళ శివ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి : కుక్కమూడి ప్రసాద్



**జనసముద్రంన్యూస్,మాచర్ల, మే 4 :**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని దళిత కులానికి చెందిన అందుగుల అభిలాష్ పై దాడి చేసి కులం పేరుతో దూషించి చంపుతానని బెదిరించిన దేవళ్ళ శివపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని నరసరావుపేట లోని పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయం నందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ సంతోష్ కు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్, మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి ఉమ్మడి గుంటూరు, పల్నాడుజిల్లా అధ్యక్షుడు చింతిరాల మీరయ్య మాదిగ బాధితునితో కలిసి ఫిర్యాదు చేశారు.

**ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ..**

మాచర్ల మండలం మాచర్ల పట్టణం 11వ వార్డు ఎస్సీ హిందూ మాదిగ కులానికి చెందిన దళితుడైన అందుగుల అభిలాష్ ను మాచర్ల పట్టణం బీసీ కులానికి చెందిన దేవళ్ల శివ అనే వ్యక్తి 27 ఏప్రిల్ 2026న ఉదయం సుమారు 9 గంటల సమయంలో అభిలాష్ ఇంటి వద్ద ఉండగా అతనిపై దాడి చేసి మాదిగ నాకొడకని కులం పేరుతో దూషించి గొంతు పై కాలేచి నులుముతు చంపుతానని బెదిరించటం జరిగిందని,ఇదేమని అడిగిషతే నీ దిక్కున్న చోట చెప్పుకోమని ఎప్పుడైనా నిన్ను చంపేస్తానని బెదిరించటం జరిగింది.

# ఉచిత వైద్య శిబిరం



**తూర్పుగోదావరి/ సీతానగరం/ మే 04 / జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమం నందు సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

ఈ శిబిరం రాజమండ్రి రామకృష్ణ మిషన్, వేమగిరి పరమహంస యోగానంద కంటి వైద్యశాల వారిచే 200 మందికి, డాక్టర్ రాయుడు శ్రీనివాస్, డాక్టర్ సత్యం రమేష్ బాబు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరం నందు ఏడుగురికి కంటి వైద్యం నిమిత్తం వేమగిరి పరమహంస యోగానంద కంటి వైద్యశాలకు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రతినిధి జీ. సుశీల, వై. వెంకటనారాయణ, ముత్యం నరసింహమూర్తి, ముత్యాల సూర్యనారాయణ, సిహెచ్. ఉత్తమ్, కే. శ్రీనివాసరావు, చంటిబాబు, ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో
## ఆరోగ్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివాస్‌లిడాక్టర్ కాంచన



**(జన సముద్రం) (నాయక్ )(రాజుపాలెం)**

మండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో పై అధికారుల శ్రీ డాక్టర్ పి జగదీష్ ప్రాంతీయ ఉపాసంచాలకులు ఆదేశానుసారం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ డాక్టర్ కాంచన ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారుల మరియు ముఖ్య అతిథి వి శ్రీనివాసరావు ఎంపీడీవో ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్యం పైన అవగాహన సదస్సు మరియు వైద్య శిబిరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి వేసవి కాలంలో వృద్ధులు గర్భిణీ స్త్రీలు పిల్లలు వడదెబ్బ, నీరసం నుంచి తప్పించుకోవడానికి ప్రతిరోజూ 3-4లీటర్ల నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవాలి. ముఖ్య అతిథి బి శ్రీనివాసరావు ఎంపీడీవో మాట్లాడుతూ ఎండలో వెళ్లేటప్పుడు రుమాలు చున్నీ టోపీ గొడుగు కాటన్ దుస్తులు, సన్‌స్క్రీన్ లోషన్ వాడాలి, ఉదయము 10-5 సాయంత్రం గంటల మధ్య బయటకు వెళ్లకపోవడం ఉత్తమం. పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా శరీరాన్ని చల్లగా ఉంచుకోవచ్చు.

ముఖ్యమైన వేసవి జాగ్రత్తలు: డాక్టర్లు తెలియపరిచారు హైడ్రేషన్: దాహం వేయకపోయినా తరచుగా నీరు తాగాలి, నిమ్మరసం, కొబ్బరి నీరు, సబ్జనీరు రాగి జావా సంకటి మజ్జిగ మరియు ఒక గ్లాస్ నీటిలో నిమ్మకాయ రసం చిటికెడు ఉప్పు కొంచెం కండ చక్కెర కలుపుకొని త్రాగవలెను అక్కడికి వచ్చిన వారందరికీ వైద్య శిబిరం నిర్వహించే ఆయుష్ మందులను ముఖ్య అతిథి బి శ్రీనివాసరావు ఎంపీడీవో ఆధ్వర్యంలో మందులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధికారులు ముక్కంటి శ్యామ్ వెంకటేశ్వర్లు గ్రామస్తులు ఆయుష్ సిబ్బంది జిలాని మొదలగు వారు పాల్గొన్నారు

# మళ్లీ కెసిఆర్ సీఎం కావాలని మొక్కు చెల్లించుకున్న ఓర్సు ముత్యాలు

**జనసముద్రం న్యూస్ మే 04: డిండి :-**



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం వావిల్ కోల్ వడ్డరిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు మళ్లీ కెసిఆర్ ప్రభుత్వం రావాలి అని శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుపతి ఆలయం కు వెళ్లి సోమవారం మొక్కు చెల్లించుకున్నాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలందరూ మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు,ఆరు గ్యారంటీలను నెరవేర్చకుండా ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తూ బీఆర్ఎస్ నాయకులపై కేసులను బనాయిస్తూ,ప్రజల దృష్టి మరల్చడానికి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ప్రభుత్వమంతా స్కీములు స్కములంటూ కాలం వెళ్ళదీస్తున్నారని మండిపడ్డారు.ప్రజలకు వాళ్ళు చేసేదేమీ లేదని,ప్రజలంతా మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వాన్ని కోరుతున్నారని ఓర్సుముత్యాలు ఒక ప్రకటనలో తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## ప్రజా సమస్యల వేదికలో పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలి : కాసా రాంబాబు డిమాండ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి

**జనసముద్రంన్యూస్, నర్సరావుపేట, పల్నాడు జిల్లా, మే 4 :**
సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం చేయాలని అదేవిధంగా పెండింగ్లో ఉన్న అర్జీలను పరిశీలన చేయాలని నూతనంగా ఏర్పాటైన పల్నాడు జిల్లా కేంద్రంలో రోడ్లు విస్తరింప చేయాలని, ట్రాఫిక్ సమస్యను నియంత్రించాలని, అన్ని భవనాలకు అండర్ గ్రౌండ్ సౌకర్యాలు కల్పించాలని, వేసవి కాలం ఎండలు విపరీతంగా ఉండడం వలన ప్రయాణికులకు ఆర్టీసీ బస్సులో త్రాగునీరు ఏర్పాటు చేయాలని, జిల్లా నలమూలల నుండి వచ్చే ప్రజలకు ఎక్స్ ప్రెస్ ఏపీఎస్ఆర్టీసీ ద్వారా రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఉన్న పెండింగ్ హైవే లను సత్వరమే పూర్తి చేయాలని, వ్యక్తిగత అర్జీలను పరిష్కారం చేయాలని తదితర సమస్యలపై జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్, సిపిఐ పట్టణ కార్యదర్శి షేక్ చిన్న జాన్ షైదా, సిపిఐ నాయకులు సిహెచ్ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవల్లో రాజీ పడొద్దు... సమస్యలుంటే పరిష్కరిస్తాం.. డాక్టర్లతో నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 4 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రజల ఆరోగ్య విషయంలో వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, వైద్య సేవలు అందించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు, మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ఆదేశాల మేరకు సోమవారం వారు ద్వారకాతిరుమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.
ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరుగుతున్న 13 సంవత్సరాల బాలికల వ్యాక్సినేషన్ ప్రక్రియను వారు పర్యవేక్షించారు.
అనంతరం ఆసుపత్రిలో ఉన్న మౌలిక వసతులు, ఇతర సౌకర్యాల గురించి డాక్టర్ సోహిలని అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ద్వారకాతిరుమల ఒక పుణ్యక్షేత్రం కావున ఇక్కడికి వచ్చే భక్తులకు, చుట్టుపక్కల గ్రామ ప్రజలకు మెరుగైన వైద్యం అందాలి. ఆసుపత్రి నిర్వహణలో ఏవైనా ఆటంకాలు లేదా వసతుల కొరత ఉంటే మా దృష్టికి తీసుకురండి. వెంటనే ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజుతో మాట్లాడి వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు గువ్వల మావుళ్ళు రావు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి అందుగుల రాములు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో టీవీకే ప్రభంజనం.. విజయ్‌కి అభినందనలు తెలిపిన నవులూరి శివారెడ్డి





**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, మే 4 ;**
విజయ్ మొదట పార్టీని ప్రకటించినప్పుడు అందరూ నవ్వుకున్నారని, కానీ ఆ నవ్వులే ఇప్పుడు నోళ్లు నొక్కుకొనేలా చేశాడు జోసెఫ్ విజయ్ అని మాజీ జై భారత్ నేషనల్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా విజయ్ కి శివారెడ్డి అభినందనలు తెలియజేసి మాట్లాడుతూ..
జోసెఫ్ విజయ్ ప్రధానంగా యువత, మహిళల ఓటు బ్యాంకును రాబట్టడంలో సక్సెస్ అయ్యారన్నారు శివారెడ్డి. తమిళనాడులో ఉన్న లక్షలాది మంది అభిమానులు విజయ్ కు ఈ ఎన్నికల్లో అండగా నిలిచారని శివారెడ్డి పేర్కొన్నారు. అలా విజయ్ తమిళనాడు ప్రజల నాడిని సులువుగా పట్టాడని, తన మ్యానిఫేస్టోను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే కాకుండా, ఏ పార్టీతోనూ కలవకుండా తాను ఒంటరిగా పోటీ చేస్తానని ప్రకటించి తన ధైర్యాన్ని చెప్పకనే చెప్పాడన్నారు.
ఆ ధైర్యానికి తమిళ తంబిలు ఫిదా అయినట్లే కనిపిస్తుందని, విజయ్ జోసెఫ్ పార్టీ టీవీకే కు వస్తున్న ఆధిక్యత చూస్తుంటే దళపతి మరో ఎంజీఆర్ లా మారినట్లే అనిపిస్తుందని శివారెడ్డి తెలిపారు.

## ద్వారకాతిరుమల నూతన డిప్యూటీ ఎంపీడీవోగా కుమారి బాధ్యతలు స్వీకారం.



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 4 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల మండల నూతన డిప్యూటీ ఎంపీడీవోగా కుమారి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె ఎంపీడీవో ప్రకాష్‌ను, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణను మరియు ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు నేతృత్వంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులైన లబ్ధిదారులందరికీ అందేలా ప్రత్యేక కృషి చేయాలని కోరారు. మండల పరిషత్ అభివృద్ధి పథంలో అన్ని గ్రామాల సచివాలయ సిబ్బందితోనూ, ప్రజాప్రతినిధులతోనూ సమన్వయం చేసుకుంటూ బాధ్యతలు నిర్వహించాలని వారు సూచించారు.
ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్ మరియు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడి చేసిన వ్యక్తులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి

**జనసముద్రం న్యూస్ అమడగురు**
అనంతపురం జిల్లామనంవిలేఖరి పైనదాడి జరిగిన నిద్ర మత్తులో రాష్ట్ర ప్రభుత్వం హోంశాఖ అధికారులు
ప్రభుత్వా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులకు భద్రతకు ప్రత్యేకంగా చట్టాలు అమలు చేయాలని
అమడగూరు మండల పోలీస్ పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ తాసిల్దార్ గారికి.విన్నత పత్రం అందజేశారు
జర్నలిస్టులకు సంపూర్ణంగా దళిత.సంఘాలు మద్దతిస్తూ
మొన్నటి రోజున అనంతపురంలో జరిగిన శ్రీ గీతం కళాశాల నిర్వాహకురాలు మనీషా నాయర్ ఓవరాక్షన్ తీరు అహంకారానికి నిదర్శనంఆమె తీరు పై తీవ్రంగా ఖండించిన
-విలేకరితో తన కాళ్ళను పట్టించుకోవడం దుర్మార్గపు చర్య
విద్యావంతురాలిగా ఉండి ఇలా వ్యవహరించడం సిగ్గుచేటుప్రెస్ క్లబ్ వద్ద నిరసన తెలుపుతున్న



జర్నలిస్టు, ప్రజా సంఘాల నాయకులపై బెదిరింపులతో ఆమె దురుసు ప్రవర్తన
ఈరోజు మనం దిన పత్రికా విలేకరి లక్ష్మీనారాయణ పై శ్రీ గీతం కళాశాల నిర్వాహకురాలు మనీషా ఠనాయర్ వ్యవహరించిన తీరు పై బి కదిరప్ప జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ విలేకరుల పై, జర్నలిస్టులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి, భావ ప్రకటనా స్వేచ్ఛకు హానికరమని ఆయన అభివర్ణించారు. ఈ మధ్య జర్నలిస్టులపై, విలేకరులపై బెదిరింపు చర్యలు, దాడులు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక దళిత సోదరుడైన మనం దినపత్రిక విలేకరి లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యుల మధ్య చిన్న పిల్లలను ఉన్న గమనించకుండా వేలు చూపి బెదిరిస్తూ అహంకారంతో తన కాళ్ళను పట్టించుకుంటున్న గీతం కళాశాల నిర్వాహకురాలు మనీషా నాయర్ వ్యవహరించిన తీరు దారుణం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న దృశ్యం చూస్తే ఆమె వ్యవహరించిన తీరు ఏపాటిదో అర్థం అవుతుంది. ఇలా వ్యవహరించిన వారి పై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని, జర్నలిస్టు సంపూర్ణంగా మద్దతిస్తూ
ఈ కార్యక్రమంలో జి నరసింహులు కే గంగాధర్ డి ఉత్తప్ప రామకృష్ణ శ్రీనివాసులు.సురేష్ పి సుధాకర్ ఇతర ప్రజా సంఘాలు మండల జర్నలిస్టులు తదితరులుపాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ విజయ దుందుభి.

- **కుక్కునూరు మండల బిజెపి నాయకుల కార్యకర్తల కోలాహలం.**
- **మండల కేంద్రంలో భారీగా బాణాసంచా కాల్చి స్వీట్లు తినిపించుకున్న కూటమి నాయకులు.**

**కుక్కునూరు ది. 04 మే 2026, జనసముద్రం కుక్కునూరు ప్రతినిధి మణికంఠ.**
భారతదేశంలో భారతీయ జనతా పార్టీ పశ్చిమ బెంగాల్లో, అస్సాంలో, పాండిచ్చేరిలో విజయకేతనం ఎగరవేసింది. భారతదేశంలో పశ్చిమ బెంగాల్ లో ఎంతో కీలకంగా వ్యూహాత్మకంగా వ్యవహరించి భారీ మెజారిటీతో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. భారతీయుల ఔన్నత్యాన్ని, భారతీయుల
ఆత్మగౌరవాన్ని భారతీయ జనతా పార్టీ కాపాడింది. ఈ యొక్క విజయాన్ని భారతదేశ పౌరుల విజయం గా భావించి కుక్కునూరు మండలంలో బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ, ప్రధాన కూడలి వద్ద భారీగా బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి ఆనందోత్సాహాలతో వేడుక



జరుపుకున్నారు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి కార్మిక శిల్ జిల్లా వాడపల్లి లక్ష్మాచార్యులు గారు మాట్లాడుతూ ఇది యావత్ హిందూ జాతి విజయంగా కొనియాడారు. భారతదేశంలో నరేంద్ర మోడీ అమిత్ షా నాయకత్వం ఉన్నంతసేపు భారతీయులు ధైర్యంగా ఉండొచ్చు అని భావించారు. భారతీయ జనతా పార్టీ ధార్మిక జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మణాచార్యులు, మండల అధ్యక్షులు కె.వి.ఎన్ దొర, మండల ప్రధాన కార్యదర్శి బాల మణికంఠ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు తూము వెంకన్న, సీనియర్ నాయకులు బిక్కసాని బుచ్చయ్య



చౌదరి, గుత్త లక్ష్మణరావు, దుద్దుకూరి కృష్ణార్జున రావు, పొక్కుల నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి రామాచారి, మండల కార్యదర్శి వేముల శేషగిరి, ఎస్టీ అధ్యక్షులు బిట్ట అప్పారావు, యువ మోర్చా అధ్యక్షులు శంకర్రావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిచ్చుక రాజు, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ, మాజీ సైనిక ఉద్యోగి ములిసెట్టి నరేష్ కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## లింగపాలెం మండలంలో మద్యం దుకాణాలలోతనిఖీలు

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి మే04**
డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఏలూరు శ్రీమతి .శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ & ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఏలూరు శ్రీ. కె.వి.యన్.ప్రభు కుమార్ , డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి , ఏలూరు జిల్లా శ్రీ.ఆవులయ్య గారు ఆదేశాల ప్రకారం చింతలపూడి స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది కలిసి ఎక్సైజ్ నేరముల కొరకు దాడులు నిర్వహించగా లింగపాలెం మండలం తువ్వాచీలకరాయుడు పాలెం గ్రామానికి చెందిన సోమేశ్వర రావు అను వ్యక్తి వద్ద నుండి (08) డ్యూటీ పెయిడ్ మద్యం సీసాలు స్వాధీన పరుచుకుని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేయడమైనది !అలాగే లింగపాలెం మండలంలో గల పలు మద్యం దుకాణాలలో తనిఖీలు చేసి సురక్ష యాప్ ద్వారా మద్యం సీసాలు స్కాన్ చేసి విక్రయాలు జరుపుట



గురించి అవగాహనా కల్పించినారు.
ఈ దాడుల లో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ లు అబ్దుల్ ఖలీల్ , జె. జగ్గారావు మరియు



సిబ్బంది పాల్గొన్నారని ఎక్సైజ్ సి. ఐ.పి.అశోక్ తెలిపినారు.

## ద్వారకాతిరుమల మండలంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ పర్యటన.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మే 3 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలంలో ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ ఆదివారం విస్తృతంగా పర్యటించారు. 'మన ఊరు - మన జెండా' కార్యక్రమంలో భాగంగా ఆయన పలు అభివృద్ధి మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మండలానికి విచ్చేసిన మాధవ్‌కు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం పంగిడిగూడెంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన బీజేపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన సమక్షంలో పలువురు ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు.అనంతరం కోడిగూడెంలో జెండా వందనం చేసిన తర్వాత, అక్కడ ఏర్పాటు చేసిన జెండా స్తూపంపై ఉన్న



క్యూఆర్ కోడ్ గురించి మాధవ్ ప్రజలకు వివరించారు. ఈ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి ఆ గ్రామానికి ఎన్ని నిధులు మంజూరయ్యాయి, అమలవుతున్న కేంద్ర పథకాల వివరాలను పారదర్శకంగా తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.
తదనంతరం సిహెచ్. పోతేపల్లిలోని సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో డైరెక్టర్ చెలికాని సోంబాబు ఏర్పాటు చేసిన 'సనాతన ధర్మం' సభకు పి.వి.ఎన్. మాధవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మం యొక్క గొప్పతనాన్ని, మన మూలాలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.
బొలిశెట్టి శ్రీనివాస్ తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే మాట్లాడుతూ... సనాతన ధర్మాన్ని నాశనం చేయాలని చూసే వారి ప్రయత్నాలు ఎప్పటికీ సాగవని, ప్రతి హిందూ తన ధర్మాన్ని కాపాడుకోవాలని, మత మార్పిడులను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.
ముళ్లపూడి బాపిరాజు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వ లక్ష్యాలను, ధర్మ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు.
ఈ కార్యక్రమంలో గోపాలపురం జనసేన ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి,

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 4, 2026:**

డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.

సోమవారం జిల్లాలోని బెల్లంపల్లి డివిజన్ పరిధిలో బెల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో నోడల్ అధికారిగా రాజస్వ మండల అధికారిని నియమించి తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు స్వీకరించిన 30 రోజులలోగా పరిష్కరించాలని, లేని పక్షంలో




తిరస్కరణ, అందుకు గల కారణాలతో దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల సంబంధిత వివరాలను పోర్టల్ లో నమోదు చేసి అర్జీదారులకు రసీదు అందించాలని, దరఖాస్తుదారులు ప్రజావాణి పోర్టల్ లో తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి వచ్చే ప్రజలకు



త్రాగునీరు, కుర్చీలు, అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 4:**



భీమారం మండలంలోని మద్దికల్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జైపూర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని వరి కొనుగోలు కేంద్రం ఇన్చార్జి చింతం సృజన్ ప్రారంభించారు, చింతం సృజన్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు,

ఈ కార్యక్రమంలో మద్దికల్ మాజీ సర్పంచ్ దేగ రమేష్, స్థానికులు పాల్గొన్నారు

# గంజాయి కేసులో పరారీలో ఉన్న మహారాష్ట్రకు చెందిన నిందితుడి అరెస్ట్



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి:ఉబ్బనపల్లి ప్రసాద్ మే:04**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివారం అనగా తేదీ 04.05.2026 నాడు 2025 అక్టోబర్ నెలలో సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 498 కేజీల ఎండు గంజాయి కలిగిన లారీ కంటైనర్ పట్టుకొని ఇద్దరు నిందితులైన జగదీష్ దయారాం పాటిల్ అలాగే లారీ డ్రైవర్ సంజు కుమార్ లను సుజాతనగర్ పోలీసు వారు పట్టుకుని రిమాండ్కు పంపించడం జరిగింది ఇట్టి కేసులో పరారీలో ఉన్న గంజాయిని ఒడిస్సా రాష్ట్రంలోని జైపూర్ చెందిన వ్యక్తి వద్ద నుండి కొని నారీ కంటైనర్ లో పెట్టి తరలించన మూడవ ముద్దాయి అయిన మహారాష్ట్ర కు చెందిన అమిత్ రోహిదాస్ పాటిల్ అను వ్యక్తిని ఈరోజు సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రమాదేవి పట్టుకొని కేసు దర్యాప్తు అధికారి చుంచుపల్లి సీఐ ఆర్ వెంకటేశ్వర్లు రిమాండ్ కు తరలించడం జరిగింది కాబట్టి గంజాయి ఇతర మాదక ద్రవ్యాలను కొనడం అమ్మడం కలిగి ఉండడం తాగడం ట్రాన్స్పోర్ట్ చేయడం చట్టరీత్యా నేరం అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు

# మల్లాడి అభిమానులు సంబరాలు





**మొగల్తూరు మే 04 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

మల్లాడి కృష్ణారావు ఆరవసారి శాసనసభ్యులుగా విజయం సాధించిన సందర్భంగా ఆయన అభిమానులు మొగల్తూరులో ఘనంగా సంబరాలు నిర్వహించారు. సోమవారం సాయంత్రం 216 నేషనల్ హైవే ఆనుకుని నయారా పెట్రోల్ బంక్ సమీపంలో అభిమానులు భారీగా చేరుకొని కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేసారు. అనంతరం పటాకులు కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ మల్లాడి కృష్ణారావు ప్రజల అభిమానం పొందిన నాయకుడని, ఆయన మరోసారి విజయం సాధించడం ఆనందకరమని తెలిపారు.

ఆయన అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మల్లాడి వెంకటేశ్వర్లు, కొల్లాటి బాబురావు, బర్రి నాగరాజు కొల్లాటి భోగరాజు మోకా ఏడుకొండలు కొల్లాటి నరసింహారావు పెంకే చంటి కోపనాతి శ్రీనివాసరావు. గుడాల సత్తిబాబు తదితరులు అభిమానులు గ్రామస్తులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ముక్కా రూపానంద రెడ్డి, జన్మదిన వేడుకలు

## వివాహ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా ప్రత్యేక అన్నదానం

**ముక్కా వారి పల్లె జన సముద్రం న్యూస్ మే 0 4 (రైల్వే కోడూరు నియోజకవర్గం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు)**

భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గం ఇంచార్జ్ ముక్కా.రూపానంద రెడ్డి జన్మదిన వేడుకలు మరియు ముక్కా రూపానంద రెడ్డి, ముక్కా వరలక్ష్మి రెడ్డి, దంపతుల వివాహ వార్షికోత్సవం వేడుకలు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ, పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి వారి ఆధ్వర్యంలో ఆశ్రమంలో కేక్ కటింగ్ భారీ అన్నదానం ఏర్పాటు చేసి ఎంతోమంది ఆకలి తీర్చిన గొప్ప మనసున్న దాన శీలుడు, దయామయుడు, దయాగుణం గలవారు ముక్కా రూపానంద రెడ్డి, ముక్కా వరలక్ష్మి రెడ్డి,వారు ఆ దంపతుల దంపతుల





వివాహ వార్షికోత్సవం సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం కు శాశ్వత మంచి నీళ్ళ దాతగా ఆశ్రమం అవసరాల నిమిత్తం ఒక లక్ష రూపాయల విలువైన షబార్షబుల్ జెట్ మోటార్ బోరు మోటర్ విరాళంగా అందించారు 50,000 వేల రూపాయలు పైబడి ఆర్థిక సహాయం నగదు రూపంలో అందించడం జరిగిందని జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రమణ్యం స్వామి వర్కింగ్ మేనేజర్ దట్టమ్ రఘురామయ్య వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ముంతాజ్ బీబీ చాన్, భగవద్గీత బోధకులు చల్లా విజయ భారతి రెడ్డి, ఆరోగ్య పరిరక్షకులు విశ్రాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చల్లా లక్ష్మీకర్ రెడ్డి, గ్రామ పెద్దలు కొట్టం సాగరయ్య, ఈయన రాతి వెంకటయ్య మొదలగువారు పత్రికా రంగానికి ప్రత్యేక ప్రకటన ద్వారా తెలిపారు.

# రైతులు ముందస్తు ఏర్పాట్లతో ధాన్యం కాపాడుకోవాలి

## - జిల్లా కలెక్టర్ హైమావతి



**జనసముద్రం న్యూస్, కోహెడ, మే 4:( కోహెడ ప్రసాదరావు)**

రాబోయే వారం రోజుల్లో జిల్లాలో అకాల వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సోమవారం జిల్లా కలెక్టర్ శ్రీమతి కె. హైమావతి సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2025-26 యాసంగి సీజన్కు సంబంధించి జిల్లాలో 427 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో సుమారు 350 కేంద్రాల్లో ఇప్పటికే కొనుగోలు ప్రక్రియ ప్రారంభించినట్లు వెల్లడించారు. వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు రాబోయే వారంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడవకుండా టార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా, కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించే సమయంలోకూడాటార్పాలిన్‌లను వినియోగించాలని తెలిపారు. ప్యాక్స్ కేంద్రాల్లో మెజ్ (మొక్కజొన్న) కొనుగోలు చేపట్టాల్సి ఉందని,

ఇందుకు సంబంధించి ఇప్పటికే 10 వేల గన్ని బ్యాగులు సరఫరా చేసినట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి మరిన్ని గన్ని బ్యాగులను కూడా అందజేస్తామని పేర్కొన్నారు. గత యాసంగిలో జిల్లాలో 3 లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని. ఈ సారి దాదాపు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. ఇప్పటికే సుమారు 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని సమీపంలోని రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని, దూర ప్రాంతాలకు కూడా అవసరాన్ని బట్టి రవాణా సదుపాయాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

# ప్రజావాణి కార్యక్రమం,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మే 4, 2026:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు భీమారం మండల ఎంపీడీవో మధుసూదన్ అన్నారు, సోమవారం రోజున భీమారం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు, ఎంపీడీవో మధుసూదన్ మాట్లాడుతూ భీమారం గ్రామానికి చెందిన సిసి రోడ్డు నిర్మించాలని వినతి పత్రం అందజేసినట్టు తెలియజేశారు,




ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అంజమ్మ, ఎంఈఓ శ్రీనివాసరావు, ఎంపీ ఓ సతీష్ రెడ్డి, పశు వైద్యాధికారి రాకేష్ శర్మ, మిషన్ భగీరథ ఏ ఈ రాజమౌళి, పాల్గొన్నారు

# బి జె పి ఎన్నికల విజయోత్సాహం

## ఎల్కతుర్తిలో బీజేపీ శ్రేణుల సంబరాలు



**ఎల్కతుర్తి, మే 4(జనసముద్రం)**

పశ్చిమ బెంగాల్, అస్సాం మరియు పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు.మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మిఠాయిలు పంచుతూ, టపాసులు పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలకున్న విశ్వాసానికి ఈ విజయమే నిదర్శనమని పేర్కొన్నారు.అలాగే, “మోదీ అభివృద్ధి పథకాలు, అమిత్ షా వ్యూహరచన వల్లనే దేశవ్యాప్తంగా బీజేపీ జైత్రయాత్ర కొనసాగుతోంది. భవిష్యత్తులో తెలంగాణలో కూడా కాషాయ జెండా ఎగరడం ఖాయం” అని మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కుడుతాడు చిరంజీవి, సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, ముష్క వెంకటేష్, జనగాని కిష్టయ్య, ఆడెపు శ్రీ వర్ధన్, చిదురాల వెంకటేష్, పల్లెపాటి మధుకర్ రావు, మాజీ సర్పంచ్ కడారి ప్రసాద్, నాంపల్లి అశోక్, పెరుగు మధు, కొడం రమేష్, చెదిరం రాకేష్, ఎర్రోళ్ల రాజు, కొలిపాక శ్రీనివాస్, మాటూరి విద్యాసాగర్, రంజిత్, శ్రీనివాస్, దేవరావు, సుఖినే సుధాకర్ రావు, కోమటిపల్లి నాగరాజు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram